GOLKONDA PATRIKA
Hyderabad . Dn.

సంపుటి 2 ... సంచిక 253
పేజీలు 4 ... వెల 0-1-0
హైద్రాబాద్ ... మంగళవారం
23 — 10 — 1956

తెలంగాణా జాతీయ దినపత్రిక

Estd 1925 Reg H 45

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

దీపావళి
కొరకు సరికొత్త వస్త్రముల స్టాకు
స్త్రీ, పురుషులకు, అనువగునవి
మీకు నచ్చేలా చేయుటకు సిద్ధముగానున్నాము.
ఆర్. ఆర్. గోపాల్
బట్టల వర్తకులు, పత్తర్‌గట్టి, హైద్రాబాద్.
ఫోన్: నెం. 5854. స్థాపితము: 1916.

నెహ్రూ, ధేబర్‌లతో చర్చలకు 25న శ్రీసంజీవరెడ్డి ఢిల్లీప్రయాణం

ఆంధ్రప్రదేశ్‌లో ఉపముఖ్యమంత్రిపదవి ఉంటుందని వివరణ

'తెలంగాణప్రజల రక్షణలపై జరిగిన ఒప్పందం పూర్తిగా అమలు జరుగుతుంది'

గైడ్ కమీషనర్ల అంతర్జాతీయసమావేశం

ప్రధానినెహ్రూచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, అక్టోబరు 22

భారత ప్రధానినెహ్రూ నేటి సాయంత్రం యిక్కడి నవ్రోహాన్‌వద్ద ఆసియాప్రాంతంలోని అంతర్జాతీయ గైడ్‌కమీషనర్ల సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు. బాలికగైడ్ల ఉద్యమాన్ని నిర్వహించే సూత్రాలు "పంచశీల" సూత్రాలతో ఏకీభవిస్తున్నాయని తెలుసుకోవడం తనకు సంతోషంగా ఉన్నదని ఆయనన్నారు.

ఆస్ట్రేలియా, బర్మా, సిలోన్, ఈజిప్టు, జపాన్, పాకిస్తాన్, ఫిలిప్పైన్స్, సింగపూర్, బ్రిటన్, అమెరికా, ఇండియాలలోని గైడ్లసంస్థల ప్రతినిధులు యిందు పాల్గొన్నారు.

ఇట్టి ప్రాంతీయ సమావేశం ఆసియాదేశంలో జరగడం యిదే తొలి పర్యాయం. ఐరోపా ఖండానికి తొలిన మహాసభ గతసంవత్సరం స్విట్జర్లండ్‌లో జరిగింది.

శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో గైడ్లముందుంచబడిన ఉన్నత కార్యాలు శాంతి బాంధవియామైనవన్నారు-ప్రాచీనకాలంలో మహాపురుషులు, పదాతులుకూడ యిట్టి ఆశయాలే ప్రపంచానికి తెలిపారు.

కొంతకాలంక్రితం దేశాలు ప్రత్యేకంగా మనగలిగేవి. కాని మనకాలంలో ఏదేశమూ అలాచేయడం సాధ్యం కాలేదు- ప్రపంచ వ్యవహారాలు నిర్వహించడం ఒకరికొకరు అవసరం చేసుకొనడం యితరుల విషయంలో ఎక్కువగా జోక్యం చేసుకోవడం నేడు అత్యవసరమని శ్రీ నెహ్రూ అన్నారు. భారతదేశం నూచించిన 'పంచశీల' అన్నే సహజీవనానికి మనమూ శాంతిగా ఒకరి వ్యవహారాలలో ఒకరు జోక్యాన్ని కల్గించుకొనకపోవడం, ఒకరిలో ఒకరు సహకరించడం అనే అంశాలపై ఆధారపడి ఉన్నట్లు ఆయన నన్నారు.

స్త్రీల ప్రముఖపాత్ర

ప్రపంచ వ్యవహారాలలో స్త్రీలు క్రమేణా ఎక్కువ పాత్రనుగైకొంటున్నందుకు ఆయన సంతోషం ప్రకటించారు. ఈ కృషిలో బాలికల గైడ్లసంస్థవారికి శిక్షణ యివ్వగలదని ఆశిస్తున్నానన్నారు.

బాలికలగైడ్ల ఉద్యమం ఇతరులకే గాక గైడ్లకుకూడ ముందిని కల్గిస్తుందన్నారు.

భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ అధ్యక్షుడు శ్రీమంగళదాస్‌పర్వాసా, జాతీయకమీషనర్ పండిత్ హృదయనాథ్ కుంజ్రూ, గైడ్ల ఛీఫ్‌కమీషనర్ శ్రీమతి హాన్-సి- కౌటస్, శ్రీమతి లక్ష్మీముఖర్జీలు కూడ ప్రసంగించారు.

ఈ సమావేశం జయప్రదంకావాలని కోరుతూ రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్, ప్రధాన ఛీఫ్ గైడ్ లేడీ బేడెన్‌పౌవెల్ మున్నగువారు సందేశాల్ని పంపించారు. వచ్చే సోమవారంవరకూ సమావేశం కొనసాగుతుంది.

యువజన మహోత్సవం

ప్రధానినెహ్రూ నేటి సాయంత్రం ఢిల్లీలో తృతీయ అంతర విశ్వవిద్యాలయ యువజన మహోత్సవాన్ని ప్రారంభిస్తూ సహనం, పరస్పరంబంధకరినొకరు అవగాహనం చేసుకోవడం నేడు ఇండియాలో అత్యవసరమన్నారు.

భారతదేశం దానంతటదే ఒక చిన్న ప్రపంచమన్నారు-ఇతరులలో కలసిమెలసి ఉంటేనేగాని ఈదేశం లో జీవించడం సాధ్యంకాదు- ఓర్వలేని తనంవలన విద్వేషాలు తలెత్తుతాయి- విభేదాలున్నా ఒకరి దృక్పథాన్ని ఒకరు అవగాహన చేసుకోవాలి.

యువకులు ఎల్లప్పుడూ కొత్త భావాల్ని, ఆలోచనల్ని పొందుతూ ఉండాలన్నారు- వారు సరికొత్తదృక్పథాన్ని పెంపొందించుకోవాలి- అప్పుడే త్వరలో తమ భుజస్కంధాలపై పడగల గురుతర బాధ్యతల్ని నిర్వహించగలుగుతారు. జీవితంలో విజయం మనస్సును సరిచేసుకోవడంపై ఆధారపడిఉంటుంది. ఎల్లప్పుడూ జాగరూకతతో ఉండాలి.

కేంద్ర విద్యామంత్రి మౌలానా ఆజాద్ ప్రధానిని ఆహ్వానిస్తూ ఇండియా ఎన్ని విభిన్నతలను కలిగిఉన్నా అది ఒకటేనని, కుల, మత, వర్గ విభేదాలు లేకుండా వారంతా ఈదేశానికి చెందినవారని అన్నారు.

విశ్వవిద్యాలయం నుండి బయటకురాగానే తన విద్య ముగిసిందని భావించరాదని ప్రధాని నెహ్రూ విద్యార్థులకు హితవు చెప్పారు. "మీరు విశ్వవిద్యాలయంలో నేర్చుకొనేది విద్యలోని ప్రారంభభాగమే. మీరు అతనువాత కాలం నేర్చుకోవాలి. భవిష్యత్తులో ఎక్కువగా చదివినట్లు విశ్వవిద్యాలయ విద్య మిమ్మల్ని ప్రోత్సహించినట్లయితే మీరు విశ్వవిద్యాలయంలో కాగా చదివినట్లు చెప్పవచ్చును" అని ఆయన నన్నారు.

త్వరితగతిని మారిపోతున్న ప్రపంచాన్ని క్రమక్రమంగా మారుతున్న వివిధ సమస్యల్ని అవగాహన చేసుకోవలసిందిగా ప్రధాని విద్యార్థుల్ని కోరారు.

ఐదుసుగుణాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 22

ప్రధాని నెహ్రూ నేడు యువజన మహోత్సవాన్ని ప్రారంభిస్తూ ఐదుసుగుణాలను పేర్కొన్నారు. వీటిని సక్రమంగా అమలుజరిపితే దేశాన్ని మహోన్నతం చేయవచ్చునన్నారు.

అవి: మాతృభూమిని ప్రేమించడం, భాషాయాసం పట్ల ఆసక్తి, ప్రజలపట్ల ప్రేమ, శాస్త్రం పట్ల శ్రద్ధ జాతీయ ఆస్తిరక్షణ.

మాతృభూమిపై ప్రేమ, ప్రజలపట్ల ప్రేమ ఒకటే కాదని ప్రజలపై ప్రేమ అంటే సాంఘిక దృక్పథానికి సంబంధించినదని, రెండవది రాజకీయ దృక్పథానికి సంబంధించినదని అన్నారు.

శాస్త్రంపై ప్రేమ అంటే వాస్తవమయినదానికై గానం చేయడమన్నారు.

చాల స్వల్పవిషయాలపై వాదన తమ శక్తిని వ్యర్థం చేయరాదు. దేశాన్ని ఎదుర్కొంటున్న పెద్ద సమస్యల్ని గురించి ఆలోచించాలి- కేవలం నినాదాలు చేయడాన్ని, దుర్భర్యల్ని విరమించాలి- కేవలం నినాదాలుచేసే మనిషి ఎండుకూకనికిరాని వాడు-

విద్యార్థులు విశ్వవిద్యాలయాలలో ఉండగా కాకిగూళ్ళల్ని వర్ణించరాదు. గతంలో ఇండియా స్వాతంత్ర్యానికై సమరం జరిపిందిగనుక ఆ సమరంలో అందరూ పాల్గొన్నారు- ఇప్పుడు పరిస్థితి మారింది- అందువలన విద్యార్థులు నినాదాలను చేసే ఉద్యమాలలో పాల్గొనరాదు- వారు రాజకీయ తరిణామాల్ని అవగాహన చేసుకొనవచ్చును-.

నాను జైలులో ఉండగా ఎన్నో కొత్త విషయాల్ని నేర్చుకొన్నట్లు ఆయన తెలిపారు-

ఇంతకుముందు మౌలానా ఆజాద్ తనప్రసంగంలో 33 విశ్వవిద్యాలయాలలో 30 విశ్వవిద్యాలయాలు ఈ ఉత్సవంలో పాల్గొంటున్నందుకు సంతృప్తిని ప్రకటించారు- 1954లో ఇట్టి సమావేశం జరిగితే 750మంది విద్యార్థులే హాజరుకాగా యిప్పుడు సంఖ్య 1600కు పెరిగింది-

కల్దారుస్టాంపులలోకి హోలీ దస్తావేజుల స్టాంపుల మారకం

హైద్రాబాద్, అక్టో 22

భారతరాజ్యాంగక్రమ 7వ షెడ్యూలులోని 1 వ జాబితాలో 91వ వస్తువులో నిర్దేశించబడినట్లుగా హైద్రాబాద్ రాష్ట్రంలో 1889 సంవత్సరం ఇండియన్ స్టాంపుచట్టం అమలుపరచబడినప్రకారంగా ప్రభుత్వం 1956 ఏప్రిల్ 1 నుండి క్రొత్తకల్దారుస్టాంపులను జారీచేసింది. పైన పేర్కొనబడిన 91 వ వస్తువులో నిర్దేశించబడినట్లుగా దస్తావేజులు వ్రాయుటకొరకు శాత హోలీస్టాంపులుంగల వ్యక్తులు లేదా స్టాంపుల అమ్మకందారులు వాటిని నిర్ణీతస్టాంపుడర్డు చట్టప్రకారం (హోలీ రు. 116-10-8 లు కల్దారు 100-0-0 లు) కల్దారుస్టాంపులలోనికి మార్చుకోవాలని ఇందు మూలముగా ప్రకటించబడుచున్నది. ఒకవేళ మారకం సరిపోనట్టయితే హోలీస్టాంపులను కల్దారుస్టాంపులు తీసుకోవలసి వచ్చినప్పుడు లోటానుతీర్చుటకు మిగతా డబ్బును నగదురూపంలో చెల్లించవలెను. లేదా కల్దారువిలువకు సమానమగునట్లు యితర హోలీస్టాంపులు చెల్లించవలెను. 1956 అక్టోబరు 27 వరకు మాత్రమే ఈ మారకం సౌకర్యాలు కల్పించబడినాయి- ఈ తేదీ దాటిన తరువాత శాత హోలీ స్టాంపులను కల్దారు స్టాంపులలోకి మార్చుటకువచ్చు క్లెయిములు పరిశీలించబడవు.

ఆంధ్రప్రదేశ్ తొలిముఖ్యమంత్రి

కానున్న శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అక్టోబర్ 24 వ తేదీ ఉదయం 9 గంటలకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ త్రవ్వకానికి శ్రీకారం చుట్టుతారు. కేరళ రాష్ట్రగవర్నర్ కానున్న శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు ఆ ఉత్సవానికి అధ్యక్షత వహిస్తారు.

నవంబర్ 1 న ఏర్పడనున్న నూతనరాష్ట్ర మంత్రివర్గ నిర్మాణంపై పలువురితో చర్చలు

కర్నూలు, అక్టోబర్ 22

ఆంధ్రప్రదేశ్ శాసనసభా కాంగ్రెసు పార్టీ నాయకుడుగా ఎన్నుకోబడిన ప్రస్తుత ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అక్టోబర్ 25వ తేదీన ఢిల్లీలో ప్రధాని నెహ్రూ, కాంగ్రెసు అధ్యక్షుడు ధేబర్‌లను కలసి నవంబరు 1న ఆంధ్రప్రదేశ్ అవతరణంలో బాటు ఏర్పడగల నూతన రాష్ట్ర మంత్రివర్గం విషయమై చర్చలు జరుపుతారని తెలుస్తున్నది.

శ్రీ సంజీవరెడ్డి అక్టోబర్ 24వ తేదీ హైద్రాబాద్‌కు బయలుదేరివెళ్ళి అక్కడినుండి ఆ మరుసటిరోజు విమానంలో ఢిల్లీకి బయలు దేరుతారు. శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ ఆంధ్రయూనైటెడ్ కాంగ్రెసు శాసనసభా పార్టీలో భాగమయిన ఆంధ్ర ప్రజా పార్టీ నాయకులతోనూ, హైద్రాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు గారలతో చర్చలు జరిపారు. ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ కొణిజేటి గోపాలరెడ్డితో కూడ ఆయన చర్చలుజరప వలసివచ్చింది.

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గములో కూడ ఉపముఖ్యమంత్రి పదవి ఉంటుందా? అని విలేఖరులు ప్రశ్నించగా ఉంటుందని శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ఆంధ్ర, తెలంగాణ నాయకుల మధ్యజరిగిన ఒప్పందం ప్రకారం ఈ ఉపముఖ్యమంత్రి పదవి తెలంగాణ వారికి లభిస్తుందని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

తెలంగాణ ప్రజలకిచ్చే రక్షణలపై జరిగిన ఒప్పందం పరిపూర్ణంగా అమలు జరుపబడుతుందని ఆయన అన్నారు.

ధేబర్ పిలుపు

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుపార్టీ నాయకుడుగా నిన్న ఎన్నికైన శ్రీ నీలం సంజీవరెడ్డిగారు 25వతేదీన ఢిల్లీకెళ్ళమన్నారు.

అఖిలభారత కాంగ్రెసుపార్టీ అధ్యక్షుడు శ్రీయు.ఎన్. ధేబర్ శ్రీ సంజీవరెడ్డిని కార్యాంతరం విషయంలో పిలిపించినట్లు తెలుస్తున్నది.

శ్రీ సంజీవరెడ్డి విలేఖరులతో ప్రసంగిస్తూ కానుకేవలం శ్రీకొండాలక్ష్మణ్ బాపూజీగారి ఆత్మీయతనుబట్టి ఎన్నుకోబడినానని తెలుపుతూ, ఇకముందుగూడా వారి సహాయసానుభూతులవల్లనే తన బాధ్యతలను నిర్వహించగలనని ఉద్ఘాటించారు.

శ్రీ రంగారెడ్డిగారివలనే కాను నాయకుడుగా ఎన్నుకోబడినానన్నారు.

(యు.పి-ఐ)

ఆంధ్రప్రదేశ్ ఉత్సవ సందర్భంగా రు॥ 1000

సికింద్రాబాదు మున్సిపాలిటీ గ్రాంటు

సికింద్రాబాద్, అక్టోబరు 22

'ఆంధ్రప్రదేశ్' అవతరణోత్సవ సందర్భంలో పెద్దింటుటకుగాను నేడు ఇక్కడి మున్సిపల్ కార్పొరేషన్ రు॥ 1000 డబ్బు కేటాయించినదని అధికారికార్యా తెలిసింది.

నవంబర్ మొదటి తేదీ నుండి వాలుగు రోజుల వరకు మహబూబ్ కాలేజీ ఆవరణలో జరుగు సాంస్కృతిక కార్యక్రమాలకుగాను పైమొత్తాన్ని కేటాయించబడినదని తెలుస్తున్నది.

నమ్మెబ్యాలట్ గైకొనాలని నిర్ణయం

సికింద్రాబాద్ డివిజన్ రైల్వేపని వారలచే

సికింద్రాబాద్, అక్టో 22

మొత్తం సికింద్రాబాద్ డివిజన్ రైల్వే పనివారలలో నమ్మెబ్యాలట్ గైకొనబడాలని నేడు సెంట్రల్‌రైల్వే మజ్దూర్ సంఘం సికింద్రాబాద్ డివిజన్ కార్యవర్గ సమావేశం నిర్ణయించినది.

ఈ సంఘములో 8,011 మంది కార్మికులున్నారని చెప్పబడుచున్నది. నవంబర్ 4 నుండి నమ్మెబ్యాలటు తీసుకోబడుతుంది.

సెంట్రల్ రైల్వే మజ్దూర్ సంఘం (బొంబాయి) అధ్యక్షుడు శ్రీ శుక్ల నేడిక్కడికి వచ్చి ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు.

పనివారలు నమ్మెకు అనుకూలంగా నిర్ణయంచేసే వేతనాల హెచ్చింపును కోరుతూ నమ్మె చేయగలమని పేర్కొంటూ ఒక తీర్మానం ఆమోదించబడింది. శ్రీశుక్ల రేపుఉదయం 11 గంటలకు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతారు-

నేపాల్‌లో రాష్ట్రపతి ప్రసాద్‌కు ఘనస్వాగతం

ఖాట్మండు పౌరసన్మాన సభ

ఖాట్మండు, అక్టోబరు 21

భారత ప్రెసిడెంట్ డా॥ రాజేంద్రప్రసాద్ ఖాట్మండు మునిసిపాలిటీ సమర్పించిన పౌర సన్మానానికి సమాధానం చెబుతూ నేపాల్ వివిధ సంస్కృతులకు నిలయమనీ శాంతి, సహనాలపట్ల నేపాలీయుల ప్రేమ ఎన్నదగినదనీ అన్నారు. ప్రస్తుత కల్లోలిత ప్రపంచంలో ఈ లక్షణాలు చాల అవసరమని ఆయనన్నారు.

ఉభయదేశాలమధ్య కరతాలుగా చక్కని సంబంధాలుగా ఉన్నవని రాష్ట్రపతి తెలిపారు- తమ ఆర్థికాభ్యున్నతికి పంచవర్ష ప్రణాళికను ప్రారంభిస్తున్నారని తెలుసుకోవడం సంతోషకరమని ఆయనన్నారు-

"ఇండియాలో మేము కూడ ద్వితీయ ప్రణాళికను జయప్రదంగా అమలుజరుపుతున్నాము. మీకృషిలో జయంపొందాలని బాంధిస్తున్నాం. మీ ప్రణాళిక విజయానికి ఎట్టి సహాయాన్నయినా చేయడానికి సిద్ధంగా ఉన్నాం- శాంతివలన అభ్యున్నతి కూడ అత్యవసరం" అని రాష్ట్రపతి అన్నారు.

రాష్ట్రపతికి సన్మానం

ఖాట్మండు మునిసిపాలిటీ నేడు రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్‌కు 18 అంతస్తుల పొడవుగల పశుపతినాథ్ దేవాలయం యొక్క బంగారు పతకమును బహుకరించి గౌరవించినది-

డా॥ రాజేంద్రప్రసాద్ రాష్ట్రపతి హోదాలో ఇండియా విడిచి మరోదేశానికి రావడం ఇదే ప్రథమం.

కాట్మండులోని పర్యటనపై నేడు నేపాల్ చేరుకొన్న రాష్ట్రపతికి ఖాట్మండులో నేపాల్ రాజదంపతులు, 21 వేల మంది ప్రజలు, అధికార అనధికార ప్రముఖులు ఘన స్వాగతమిచ్చారు- రాష్ట్రపతి విమానం చేసిన ఇండియా ఎర్‌ఫోర్స్ డకోటా విమానాశ్రయం చేరగానే 31 శతఘ్నులు గౌరవ సూచకంగా పేల్చబడ్డాయి.

పిమ్మట రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించిన తర్వాత రాజదంపతులతో శీతలనివాసకు వెళ్లారు.

నేపాల్ దేశ అభివృద్ధి

ఇండియాసహకారి స్తుందనిరాష్ట్రపతి

ఖాట్మండు, అక్టోబర్ 22

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ నేడిక్కడ తనగౌరవార్థం ఆసియా సంబంధాల నేపాల్ కౌన్సిల్ చేసినసన్మానానికి సమాధానం చెబుతూ ఇండియా, నేపాల్‌లు భౌగోళికంగా సాంస్కృతికంగా నన్నిహితత్వాన్ని కలిగిఉన్నవనీ, ఇండియా నేపాల్ సర్వతోముఖఅభివృద్ధి బాంధిస్తున్నదని అన్నారు.

నేపాల్‌ను సందర్శించాలని చిరకాలంగా బాంధిస్తుండగా యిప్పుడా కోరికనెరవేరిందనిరాష్ట్రపతిఅన్నారు. నేపాల్ అభివృద్ధిచెంది తీరుతుందనీ, నేపాల్ పంచవర్షప్రణాళికను అమలు జరపడంలో ఇండియా సహకారం ఉండగలదనీ రాష్ట్రపతి హామీ ఇచ్చారు.

భక్తపూర్ నగర మునిసిపాలిటీ ఇచ్చిన సన్మానానికి సమాధానం చెబుతూ ఇండియా నేపాల్ అభివృద్ధిపట్ల చాల శ్రద్ధ కలిగి ఉందన్నారు. ఇండియా - నేపాల్ దేశాల సంబంధాలు భవిష్యత్తులో మరింత బలపడగలవన్నారు.

ఖాట్మండుకు 7 మైళ్ల దూరంలో గల భక్తపూర్‌లో ప్రాచీన హిందూ బౌద్ధ దేవాలయాలున్నవి.

ఇంతకు ముందు ఆసియా సంబంధాల నేపాల్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ సుబ్రమణ్యంపీ ఇండియా ప్రెసిడెంట్ నేపాల్‌పర్యటన ప్రాధాన్యతను వివరించారు. నేపాల్ రాజధానికి ఒకదేశ అధినేత రావడం యిదే తొలివిజ్ఞాపనమన్నారు. ఇండియాలో నేపాల్‌కు సాంఘిక, ఆర్థిక, మరియు సాంస్కృతిక సంబంధాలున్నవన్నారు.

పంచవర్ష ప్రణాళిక అమలు సందర్భంలో కొత్త ఉద్యోగాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పించగలదని అధికార ప్రతినిధి ఆశాభావం

హైద్రాబాద్, అక్టోబర్ 23

రాష్ట్ర విభజన దృష్ట్యా ప్రభుత్వం కొత్తగా ఉద్యోగాలలోనికి ఎవ్వరినీ తీసుకొనకపోవడం వలన హైద్రాబాద్ రాష్ట్రంలోని నిరుద్యోగులు గత నెల రోజులుగా ఆశాభంగాన్ని ఎదుర్కొంటూ వచ్చారు. కేంద్ర ప్రభుత్వంలోనూ, ప్రయివేటు వర్గాలలోనూ కూడ ఉద్యోగావకాశాలు నన్నగిల్లినవి.

వచ్చే నెలలో ఉద్యోగ పరిస్థితులు మరింతగా విషమిస్తుందనే ఒక అధికార ప్రతినిధి అన్నారు.

అయితే నవంబర్ 1 రాష్ట్రాల పునర్విభజనగా జరిగిన తరువాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వితీయ పంచవర్ష ప్రణాళికను అమలు జరిపే సందర్భంలో అనేక ఉద్యోగాల్ని సృష్టించవచ్చునని ఆప్రతినిధి ఆశాభావం ప్రకటించారు.

సెప్టెంబర్ నెలలో సినిమా థియేటర్ ఆపరేటర్లు, సైంటిఫిక్ అసిస్టెంట్లు, డ్రాయింగ్ టీచర్లు, లేడీ ఆర్టిస్టులు, హెల్త్‌విజిటర్లు, గృహశాస్త్ర ఉపాధ్యాయినుల కొరత ఏర్పడింది.

మెట్రిక్యులేట్లు, గ్రాడ్యుయేట్లు అధిక సంఖ్యలో నున్నారు.

సెప్టెంబర్ నెలలో 3151 మంది అభ్యర్థులు రిజిస్టరు చేయబడినారు. 430 మందికి ఉద్యోగాలు లభించినవి-ఆగస్టులో 3578 మంది రిజిస్టరు చేయించగా 515మందికి ఉద్యోగాలు లభించినవి.

(ఎ- ఎన్- ఎస్)

బుల్గానిన్‌కు ఐక్ జవాబు

వాషింగటన్, అక్టో 22

బుల్గానిన్ ఐసెన్‌హోవర్‌కు వ్రాసినలేఖ నేడుగా ఐసెన్‌హోవర్‌కు అందేముందు రష్యాలో ప్రకటించబడి మందుకు నేడు ఐసెన్‌హోవర్ ఆక్షేపణ తెలిపారు- యీ విధంగా తాను ఆక్షేపణ తెలిపినప్పటికీ నిర్దాక్షిణ్యంగా ఆలేఖను తిప్పి పంపివేయడంలేదని అయినా ఇరువురినాయకుల్యా మాత్రమే ఉత్తరప్రత్యుత్తరాలు జరగడం శ్రేయస్కరమని ఐక్ తనప్రత్యుత్తరంలో పేర్కొన్నారు-

పరిస్థితులు బల్లగుడుసుగా నున్నా కాలాపూర్వతులమైనప్పటికీ ధైర్యవడబోయిన మానవజాతిని కాపాడడానికి మన సాధనాశక్తులు కృషిచేయడానికి బాంబుకూడా ఐక్ తనలేఖ చివర ఉటంకించారు.

ఆంధ్రప్రదేశ్ ఉత్సవ సందర్భంగా రు॥ 1000

సికింద్రాబాదు మున్సిపాలిటీ గ్రాంటు

సికింద్రాబాద్, అక్టోబరు 22

'ఆంధ్రప్రదేశ్' అవతరణోత్సవ సందర్భంలో పెద్దింటుటకుగాను నేడు ఇక్కడి మున్సిపల్ కార్పొరేషన్ రు॥ 1000 డబ్బు కేటాయించినదని అధికారికార్యా తెలిసింది.

నవంబర్ మొదటి తేదీ నుండి వాలుగు రోజుల వరకు మహబూబ్ కాలేజీ ఆవరణలో జరుగు సాంస్కృతిక కార్యక్రమాలకుగాను పైమొత్తాన్ని కేటాయించబడినదని తెలుస్తున్నది.

మజ్దూర్ సంఘ సెక్రటరీ గోవింద సింగ్ అరెస్టు

ఎల్క్ట్రిసిటీ శాఖ కార్మికునిపై దౌర్జన్యం జరిగిననందర్భంలో మరి7 గురి అరెస్టుకూడ

హైద్రాబాద్, అక్టో 22

నిన్న ఎల్క్ట్రిసిటీశాఖకు చెందిన నమ్మెలో పాల్గొనని ఒక కార్మికునిపై దౌర్జన్యం జరిగిన సందర్భంలో హైద్రాబాద్ రాష్ట్రమజ్దూర్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీజి- గోవింద సింగ్ నేడు అరెస్టు చేయబడినారు- ఈ దౌర్జన్య సంఘటన సందర్భంలో నమ్మెదారులు ఏడుగురిలో నలుగురు మొత్తం 8మంది అరెస్టుచేయబడినారు.

శ్రీగోవిందసింగ్ నాయకత్వంలో నమ్మెదారులు నమ్మెలో పాల్గొనని ఆ కార్మికుని రిక్షాలో బలవంతగా ఒక గల్లీలోనికి కొనిపోయి అతనిపై దౌర్జన్యం జరిగారట.

ఆంధ్రప్రభుత్వ సంస్థలకు చెందిన 4,000 మంది కార్మికులు నమ్మె ప్రారంభించి 17 రోజులయింది- నమ్మెదారులు సత్యాగ్రహం చేయడానికి సిద్ధపడుతున్నారు. ఈనమ్మె వలన అత్యవసర సర్వీసులు పటికీయిబ్బంది కలగలేదు- ఇ.ఎం-ఇ. పనివారలు, పోలీసులు తదితర పనివారలు ఆయాపనులు సక్రమంగా జరిగేటట్లు చూస్తున్నారు.

(యు.పి-ఐ)

ఇండియాకు రష్యా సర్కస్

నవంబరు 15 నుండి ప్రదర్శనం

న్యూఢిల్లీ, అక్టో 22

త్వరలో ఒకప్రఖ్యాతసోవియట్ సర్కస్ ఇండియాకు రానున్నదని టాస్‌వార్తా సంస్థ పేర్కొన్నది.

అందు తొలి ప్రదర్శనం నవంబర్ 15 న మద్రాసులో ప్రారంభమవుతుంది. ఆ తరువాత సర్కస్, బొంబాయి, ఢిల్లీ, కలకత్తాలకు తరలివెడుతుంది.

పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యాలయం

హైద్రాబాద్, అక్టోబర్ 22

హైద్రాబాదు పబ్లిక్ సర్వీసు కమీషను కార్యాలయం సోమాజీగూడాలోగల ఉమీద్‌మంజిల్ నుంచి సైఫాబాదులోని నిజామాబాద్ భవనానికి మార్చబడింది. ఈ భవనంలో లోగడ గనులడైరెక్టరుకార్యాలయం వుండేది.

న్యూయార్క్ పతి

న్యూయార్క్, అక్టోబర్ 22

ప్రారంభం	33.81
ముగింపు	33.91

వరదప్రాంతాల్లో నెహ్రూ పర్యటన

పశ్చిమబెంగాల్ మంత్రులతో చర్చలు

కలకత్తా, అక్టో 22

భారతప్రధాని నెహ్రూ నిన్న ఒక హెలికాప్టరులో ప్రయాణం చేసి పశ్చిమబెంగాల్‌లో వరదబాధిత ప్రాంతాలన్నింటినీ పరిశీలించారు.

ఆయనతోటు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి- సి- రాయ్, ఆహారమంత్రి పి-సి- సేన్‌లు కలసి- ప్రధానినెహ్రూ గౌహతినుండి నిన్న ఉదయంవచ్చి భోజనానంతరం హెలికాప్టర్‌లో వరదప్రాంతాలు పరిశీలించి తిరిగి కలకత్తాచేరారు.తరువాత వరదపరిస్థితులపై పశ్చిమ బెంగాల్ మంత్రులతో చర్చించారు.

కస్తూర్బా శిక్షణకేంద్రం

శ్రీమతి దుర్గాబాయి ప్రసంగం

హైదరాబాద్, అక్టో 22

కస్తూర్బాట్రస్టు చేపట్టిన కార్యకర్తల శిక్షణ కార్యక్రమం, ఇతర సంస్థల కార్యక్రమం ఒక పెద్ద కార్యక్రమంలోని, అంతర్భాగాలే- సుశిక్షితులయిన కార్యకర్తలులేనిదే ఏకార్యక్రమమూ నిర్వహింపబడజాలదు ఇది కేంద్ర సాంఘికసంక్షేమ బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ నిన్న యిక్కడ తెలియబరిచారు.

నిన్న హైదర్షాకోటలోని కస్తూర్బాశిక్షణ విద్యాలయంలో ప్రసంగిస్తూ శ్రీమతి దుర్గాబాయి ప్రథమ ప్రణాళికలో 5 లక్షల గ్రామాలకు (అనగా 25 శాతం) సంబంధించి 2.5 కోట్ల రూపాయలు సాంఘిక సేవకు కేటాయించబడ్డాయనీ, ద్వితీయప్రణాళికలో మిగిలిపోయినగ్రామాలన్నింటికి సంబంధించి 10.5 కోట్లు ఇవికాక 10 కోట్లు మహిళల పునరావాసానికి కేటాయించబడినవనీ ఆమె తెలిపారు- ఈ కార్యక్రమాలన్నీ పూర్తిగా శిక్షణ పొందిన కార్యకర్తలు అవసరమని ఆమె ప్రస్తావించారు.

ప్రథమ పంచవర్షప్రణాళికలోని కొనసాగిన రెండేండ్లు సుశిక్షితులైన కార్యకర్తలులేక పని కొంతకుంటుపడింది- మిగిలిన మూడుసంవత్సరాలలో 80 శాతం పని పూర్తయింది- 8 వేల గ్రామసేవికల శిక్షణకు కార్యత కస్తూర్బాట్రస్టుమీద ఉంచబడింది-

హైదరాబాదు కస్తూర్బా శిక్షణ కేంద్రం నిర్వహకను శ్రీమతి జ్ఞానకుమారి కూడా సమర్పించారు-

ఈ సమావేశానికి శ్రీ సి- డి- దేశముఖ్, కుమారి పద్మజా నాయుడు మున్నగు వారు హాజరయ్యారు-

పద్మజానాయుడుకు సన్మానం

హైదరాబాదు, అక్టో 22

పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి గవర్నరుగా నియుక్తురాలైన కుమారి పద్మజా నాయుడుకు 26వ తేదీ సాయంత్రం నగరంలోని వివిధమహిళా సాంఘిక సాంస్కృతిక విద్యాసంస్థల ఘనతయువవిడోర్కులు సన్మాన మొనర్చుటకు నిశ్చయించాయి.

కస్తూర్బాట్రస్టువారు నిన్నకుమారి పద్మజా నాయుడుకు సన్మానం జరిపారు- దీనికి శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ కూడా హాజరయ్యారు-

మైసూరు హైకోర్టు రిజిస్ట్రార్

హైదరాబాద్, అక్టో 22

మైసూరురాష్ట్రానికి కలిపివేయబడుతున్న హైద్రాబాదు మూడు జిల్లాలకు సంబంధించిన సివిల్‌క్రిమినల్ తెగల గురించి తేలుసుకోడానికి మైసూరుహైకోర్టు రిజిస్ట్రార్ సుబ్బస్వామి అయ్యంగార్ వచ్చారని- ఆయన మూడురోజులుండుతారు-

BROADWAY
AND COMPANY FOR
STYLISH TAILORS
BASHEERBAUGH HYDERGUDA ROAD

దుర్ముఖి సం॥ ఆశ్వయుజ బ॥ ర. రా. 6-25 రోహి. సు. 3-19 ఉ. వ. 8 6 మొ; 9-39 వరకు. రా. వ. 9-10 మొ; 10 42 వరకు.

నిప్పు-రొట్టె-నిప్పు

ఆ వైపున నిప్పు, ఈ వైపున నిప్పు, మధ్య రొట్టె వున్నట్లే మానవ జీవితం రజస్తమోగుణముల మధ్య వున్నది. ఫుట్‌బాల్ వలె మనిషి వీటి వలన తన్నులు తిని యెగురుటలోనే కాలక్షేపం చేయవలసి వుండును. కావున వీటిని ఎదిరించుట అవసరము.

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1956 అక్టోబర్ 23

మంగళ వారము

శ్రీ నీలం సంజీవరెడ్డి

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభా పక్షమునకు నాయకులుగా శ్రీ నీలం సంజీవరెడ్డిగారు

యెన్నుకొనబడుట సంతోషకరమైనసంగతి. ఈ విధముగా వారు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి పదవిని నిర్వహింపగలరు. చరిత్రలో మొట్టమొదటిసారి మూడుకోట్ల తెలుగు ప్రజలు ప్రజాస్వామికమైన యేక పరిపాలన క్రిందికి రానున్న యీ శుభసందర్భమున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిపదవికి యెన్నికయైన శ్రీ సంజీవ రెడ్డిగారికి మా హృదయపూర్వక అభినందనలు. ఈ బాధ్యతను శ్రీ సంజీవ రెడ్డిగారు విజయవంతముగా నిర్వహించి, తెలుగు దేశమునకు అభ్యుదయము చేకూర్చగలరని ఆశించుచున్నాము.

శ్రీ సంజీవ రెడ్డిగారి యెన్నిక ఎవరికిని ఆశ్చర్యము కలుగజేయలేదు. అత్యధిక సంఖ్యతో వీరి యెన్నిక జరుగునని తెలుగుదేశమున విశేషించి హైద్రాబాదులో సర్వత్ర విశ్వసింపబడుచుండెను. సంజీవ రెడ్డిగారికి కొన్ని సంవత్సరాల నుండి తెలంగాణమునకు రాకపోకలద్వారా యిక్కడి నాయకులతోను, కార్యకర్తలతోను సన్నిహిత సంబంధాలు ఆపత్తయేర్పడినవి. నేటి యీ ముఖ్యపదవికి శ్రీ సంజీవరెడ్డిగారేతగినవారని తెలంగాణమునందంతటను భావింపబడుచుండెను. జనరంజకులైన శ్రీ సంజీవరెడ్డిగారు యీ పదవికి యెన్నుకోబడుట ప్రజాసామాన్యమునకు సంతోషకరమైన సంగతి.

సంజీవ రెడ్డి గారు యువకులు; వారి వయస్సు నలుబదియైదు సంవత్సరాలకు మించదు. అయినప్పటికిని వారికి ప్రజాహితరంగమున మంచి అనుభవము మరియు కీర్తి కలదు. ఇప్పటివరకు వారు అవిభక్త మద్రాస్ రాష్ట్రమున మంత్రిగను, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగను, ఆంధ్ర డిప్యూటీ మంత్రిగను పనిచేసి తమ బాధ్యతలను అత్యంత ప్రశంసనీయముగా నిర్వహించియున్నారు. శాంతము, సౌజన్యము, పట్టుదల, ఉత్సాహము కార్యదక్షత మొదలైన సద్గుణాలు వారిలోగలవు. ఈ సద్గుణాలే వారి యెడల అన్ని ప్రాంతాల ప్రజలు ఆదరాభిమానాలు కలిగియుండుటకు కారణము.

సంజీవ రెడ్డిగారి దృష్టి యెప్పుడును ప్రజాసామాన్యముయొక్క అభ్యుదయము పైననే కేంద్రీకరింపబడియుండును. నాగార్జున సాగర్ ప్రాజెక్టు, తుంగభద్ర యెగువ కాలువ మొదలైన నిర్మాణాలకు వారి యొక్క పట్టుదల ముఖ్యకారణమైనది. మధ్య తరగతి రైతు కుటుంబానికి చెందిన సంజీవరెడ్డిగారు రైతాంగము యొక్క శ్రేయస్సును మరియు ప్రజాసామాన్యముయొక్క క్షేమమును అభిలషించుట, అందుకు అనుగుణముగా తమ బాధ్యతలను నిర్వహించుచు కర్తవ్య నిర్వహణమునందు ప్రశంసనీయమైన శక్తి సామర్థ్యములను వెల్లడి చేసియున్నారు. సంజీవ రెడ్డిగారు నిర్వహింపదలచిన గొప్ప పనులలో గోదావరీ ప్రాజెక్టు ముఖ్యమైనది. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా వీరు యీ ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన చర్యలను తీసుకొని తెలుగు దేశములోని అన్ని ప్రాంతాలనే కాక పొరుగు రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలనుగూడ సుజలము, సుఫలము, సస్యశ్యామలము చేయుటకు కృషి చేయుగలరని ఆశించవచ్చును.

సంజీవరెడ్డిగారు ప్రజల మనిషి. స్వయం కృషిచేత పైకి వచ్చిన ప్రజ్ఞావిధి; కర్తవ్య నిర్వహణలో విశ్రాంతి యెరుగని కార్యదీక్షాపరుడు. భారత జాతీయ కాంగ్రెస్ ప్రధాన లక్ష్యములైన శ్రేయోరాజ్య నిర్మాణము, కుల, మత, వర్గ, రహితమైన సామ్యవాద సమాజస్థాపనమునందు సంపూర్ణమైన విశ్వాసము కలిగి, చిత్తశుద్ధితో ఆ లక్ష్య సాధనకై కృషి జేయు నాయకమణి. శ్రీ సంజీవ రెడ్డిగారి ఆధ్వర్యమున ఆంధ్ర ప్రదేశ్ పరిపాలన విజయవంతముగా తెలుగు ప్రజల క్షేమమునకు, అభ్యుదయమునకు అనుగుణముగా నిర్వహింపబడగలరని ఆశించుచున్నాము.

డబ్బు ఖరు. పెట్టడం కష్టం

శ్రీమతి దుర్గాబాయి అభిప్రాయం

హైదరాబాద్, అక్టోబర్ 22

"లక్ష్మీదేవి అందరూ అనుకొనేటంత చంచలకాదు- ఆమె ఒకచోట పరితే అక్కడనుండి కదలడంకష్టం, ఎందుకంటే డబ్బు ఖర్చుచేయడం, సంపాదించడం కన్న కష్టం."అని శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ అన్నారు.

నిన్న హైద్రాబాద్‌లోని కస్తూర్బా గ్రామసేవికా శిక్షణాలయంలో మాట్లాడుతూ ఆమె హైద్రాబాద్‌లో మహిళాసంక్షేమనిమిత్తం 17 1/2 లక్షలు కేటాయించారు. ఇది 1957 మార్చిలోగా ఖర్చు పెట్టాలి. కాని ఇప్పుడు డబ్బులేదనడం అసత్యమని ఆమె పేర్కొన్నారు.

మనపూర్వులు

(శ్రీ కె. ఎల్. వి. చలపతిరావు)

[ఆంధ్ర ప్రదేశ్ అవతరణ శుభావసరం మరో పది దినాల్లోకి వచ్చింది. ప్రగతిశీల శక్తుల విజయానికి విఘ్నంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభా కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఎన్నికకావడం సర్వులకు ముదావహం. ప్రజాస్వామ్య పథంలో ఆంధ్ర ప్రదేశ్ వైభవోపేతంగా ప్రగమించడానికి ఇప్పుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు కార్యత వహించదలసివచ్చుటకుముందు ఆంధ్రోదయకు నిర్మాతలైన మన పూర్వులను స్మరించడం సముచితం. అందుకే యీ ప్రత్యేక వ్యాసాన్ని సమర్పిస్తున్నాం—సంపా॥]

ఆంధ్ర ప్రదేశ్ అవతరణావసరంగా బహుముఖ రంగాలలో సేవచేసి పరిశ్రమించిన మన పూర్వులను స్మరించవలసిన విధ్యుక్త ధర్మం ప్రతి ఆంధ్రునిమీదా వుంది, మహామహుల చరిత్రలను స్మరించి వారికి హృదయపూర్వక భక్తితాత్పర్యములతో జోహారులర్పించి అంజలి ఘటింతము.

ముందుముందుగా ఆత్మను నయితము అర్పించి ఆంధ్రరాష్ట్రము సాధించివిశాలాంధ్రావతరణకుదోహదముచేసి అవతరదధీచి అనిపించుకొన్న త్యాగశీలి, ఆంధ్రశబ్దానికే ఆదర్శప్రాయుడు, గాంధీజీ అనుంగు శిష్యుడు, నిర్మాణాత్మక కార్యవాదిఅయిన శ్రీ పొట్టి శ్రీరాములు గారికి నేడు యావదాంధ్రజాతి శిరమువంచిన నమోవాకములు చేసి అంజలి ఘటించుచున్నది.

శ్రీ గురజాడ అప్పారావు

ఆంధ్రావనిలో యాంగ్రపురుషులన బడిన వారిలో శ్రీ గురజాడ అప్పారావుగారొకరు. ఆంధ్రావనినేగాక భారతావనిని నయితము "దేశమును ప్రేమించుమన్నా" "దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్" అన్న గేయములద్వారా మేలుకొలిపిన మాన్యుడు ఈయన కడుదుగట్టిన దేశాభిమాని కాకలుతీరిన సంస్కర్త వారి కాలంలో ఊరూరా ప్రచారంచేస్తున్న కొన్ని సంఘ దురాచారాలను అప్పారావుగారు తమ రచనా నైపుణ్యద్వారా తీర్చిదిద్దారు. ఆనాటి దురాచారములకు తలమానిక మయిన శౌల్యవివాహములను సంస్కరించుటకు వారు కన్యాశుల్కమను నాటకమునుగూడ వ్రాసారి. వారు తమ రచనలద్వారా దిద్దిన మైయున్న ఆంధ్రజాతిని మేలుకొలిపిరి ఆంధ్రదేశ చరిత్రలో అప్పారావుగారు ధ్రువతారగా వెలుగొందుచున్నారు.

దేశోద్ధారకుడు

"దానం భోగోనాశః అని ధనమునకు మూడు దశలు- అర్థమేమనగా దానము చేయవలయును జ్ఞానమభివించవలయును ఇవి రెండును లేని ధనము మూడవదశయైన నాశనము పొందును- దేశోద్ధారకుడు ఈ సత్యాన్ని గ్రహించి ధనపువిలువలు తెలుసుకొని దానములు చేసెను. దేశోద్ధారక విశ్వదాత కళాపూర్ణ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు ఆంధ్రసరస్వతి ముఖ్యాల నరులలో ఒకరెల లేని ముఖ్యం ఆయన ఆగర్భ శ్రీమంతులు. 'త్యాగాయ సంభృతార్థానాం' అన్న కాళిదాసు వాక్యానికి పంతులుగారు ప్రతి రూపం వారు సంపాయించిన లక్షలు దానమొసగి దానకర్ణులయినారు. ఇక ఆంధ్రోద్యమంలోచూస్తే పంతులుగారు లేని రంగమేలేదు. ఆంధ్రోద్యమానికి మూలవిరాట్లు అయిన ఆంధ్రపత్రిక ద్వారా ఉద్యమ సారథ్యం వహించారు. ఆంధ్రదేశంలోని అన్ని సంస్థలకు వారు మహారాజపోషకులు ఆంధ్రదేశంలో ఆయన సహాయం పొందని గ్రంథాలయమేలేదు. వారే ఆంధ్రోద్యమం ఆంధ్రోద్యమమేమవంతులు గాను ఆంధ్రావనిలో చీపలకువారు చేయించిన వివాహాలు ఉపనయనాలు వారిదాతృత్వానికి గీటురాళ్లు అన్నకాణనముద్వారా వారు యశోలక్ష్మినేగాక ధనలక్ష్మినికూడా వరించిదాతగా, పత్రికా రచయితగా, రాజకీయ వేత్తగా సంఘసంస్కర్తగా ఆంధ్రదేశాన్ని ఆరాధించారు.

వీరేశలింగం పంతులు

వీరేశలింగ పంతులుగారి పేరు వింటే రూపాయి స్థిరత్వాన్ని టాలస్థాయి మహాశయులు జ్ఞప్తికి స్తారు. ఆయన ఆంధ్రులై పుట్టుటచేతనజాతి కీర్తి చంద్రికలు అఖిల భారతమును అలముకొన్నవి. బెంగాలులో రాజా రామమోహనరాయలకు సరిసమాన సంఘ సంస్కర్తగా ఆంధ్రులో వీరేశలింగం పంతులుగారు వెలిశారు. వీరి ప్రతిభ వర్ణనాతీతము. వీరేశలింగంగారు శతాధిక గ్రంథకర్త- రాజకీయ వ్యాసంగముంతగా లేకున్నను సంఘ సంస్కర్తగా పంతులుగారు ఆంధ్రలోకంలో ఆచంద్ర తారార్కంగా వర్ధిల్లగలరు. సాంస్కృతిక రంగములో వారు చూపిననవ్యరీతులు నూతన పంథాలు నేటి వారికి శిరోధార్యములు. ఎన్ని అవాంతరములువచ్చినా వీరాగ్రదత్తంతో ఏకాకిగా నిలచి కాల ప్రవాహానికి ఎదురునిలచినమేటిజట్టి.

ఆంధ్ర భీష్ములు

దరిత్రిపుటలు తిరగవేస్తే ఆంధ్రోద్యమచరిత్రలో మనకొక మహిమాన్వితుడు కనిపిస్తాడు. ఆయన త్యాగశాలి కార్యదక్షుడు పట్టిన పట్టువిడని వాడు ఆయనే ఆంధ్రభీష్మన్యాయపతి నున్నారావుపంతులుగారు. ఈన ఆంధ్రవనంలో నేటి పుష్పమకరందాలకు నీరుపోసిన వనమాలి. ఈయన అఖిలభారత కాంగ్రెస్ మహాసభ ప్రతిష్ఠాపకులలోఒకరై అనుహాసంస్థకు దివ్యజ్యోతి వెలిగించిన 72 మందిలో ఒకరైనారు. 1889 లో మద్రాసులో జరిగిన కాంగ్రెస్‌మహాసభకు ఆయన ఆహ్వానసంఘ అధ్యక్షులుగా పనిచేశారు. ప్రస్తుతము ప్రచురితమవుతున్న పత్రికలో వృత్తశ్రేణి పత్రికగా వెలుగొందుచున్న హిందూ పత్రికనీయనే స్థాపించెను.

రఘుపతి వెంకటరత్నం నాయుడు

ఈమహామహులు వీరేశలింగం పంతులుగారి సమకాలికులు. ఆంగ్లభాషలో కడుపిట్ట, కార్యదక్షతా గాంభీర్యములకలబలమయిన శరీరపుటాకారముగలవారుగొప్పవ్యక్తి శ్రీనాయుడుగారి పుపన్యాసం ఆంగ్లంలోగాని ఆంధ్రంలోని సయాగరాజులపాతం పంటే భీకరగంభీరధ్వనులతో ప్రజాహృదయాలను చూరగొన్నది ఆకాలములో శ్రీనాయుడుగారు వీరేశలింగముగారు ఆంధ్రావనికి ఉభయనేత్రములుగావర్ధిల్లి ప్రజారంజకులయ్యారు.

ఆంధ్రరత్న

మహాపురుషులు చాలకాలమునకుగాని భువినవతరించరని ప్రతీతి కాని మనఆంధ్రావనిమహాపురుషులపుట్టుకలతో నిత్యం కాలింతకాలు. మూడు దశాబ్దములకు పూర్వముకొందుదశాబ్దములతాటు ఆంధ్రరాజకీయరంగమునకేగాక భారత రాజకీయరంగమునగూడా చక్రము ద్రిప్పిన ధీరుడు మనగోపాలుడు. కాలా దూరదృష్టి గలవాడు మన పశాకమమీద చక్రముండవలెనని గోపాలుడు గాంధీజీకి ఏనాడో సూచించాడట. డ్రోలిల్ సమహాశయుని మానవ హక్కులు సిద్ధాంత సూత్రాలు అంతకుముందే ఆంధ్రరత్న సూచించియున్నారు. ఆంధ్రరత్న రాజభక్తుడై రామదాసయినాడు భక్తికి రాజకీయము సమన్వయించి ప్రజామన్నలను చూరగొన్నాడు. హాస్యరసప్రియుడు. ఈయన నడిపిన చీరాల పౌరులచరిత్ర ఆంధ్రోద్యమ చరిత్రలో చిరస్మరణీయము. ఈయన చేసిన కాళీపట్టణ న్యాయము నేటికిని సుప్రీంప్రభుత్వమువారి రికార్డులలో కలదు. కాషాయాంబరములు ధరించి రుద్రాక్షలు మెడనరించి చిరతలుచేబూని భజనలు చేయుచు ప్రజలను స్వాతంత్ర్య సమరమువైపు తరలించారు. కాకినాడ కాంగ్రెసులో ఈయన అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శియై కాంగ్రెస్ కార్యాలయాన్ని ఢిల్లీనుంచి వెజవాడకు మార్చాడు ఈయన'గోష్ఠి'యను సంస్థకు రామదండు సంస్థకు సృష్టికర్త,గొప్పవక్త,పాటగాడు'పుంసాం మోహనరూపాయ' అన్నట్లుండేవారు. ఆంధ్రదేశానికి ఈయనచేసిన సేవ అనన్యసామాన్యం. సిద్ధాంతాలు రాద్ధాలంటే ఆదర్శ ప్రబోధంచేశాడు ఆంధ్ర రత్న.

ఆదిభట్ల నారాయణదాసు

శ్రీ నారాయణదాసుగారి పేరు వినని వారు ఆంధ్రులోనేకాదు అఖిల భారతంలో లేరు. వారు పురాణకథలన్ని హరికథారూపంలో గానంచేసి ఆంధ్ర ప్రజల్ని మంత్రముగ్ధుల్ని చేశారు. చక్కని కంఠధ్వని కలిగి వినుట కింపుగా శాస్త్రీయ సంగీతమునకు జానీలుపెట్టి సభలలో పాడేవారు.ఆనాటి వారి సభలు యినుకచేస్తే శాలమంతా జనసముదాయాన్ని ఆకర్షించేవి. శ్రీనారాయణదాసుగారు హరికథాపితామహులు నేటి హరిదాసులంతా వారికి దాసులే. ఇటు విజయనగరంమహారాజులుంగారి ఆటు మైసూరు మహారాజావారి పోషణ్నేహబాష్పవ్యాలకు శ్రీదాసుగారు తమ కష్టనిగాశాస్త్రుతంవల్ల పొందగలిగారు.

చింతామణి, ఈడ్పుగంటి పున్నయ్య

పేరెన్నికగన్న ఆంధ్ర మహామహులలో సర్.సి.వై. చింతామణి ఈడ్పుగంటి రాఘవేంద్రరావుగారు కోటంరాజు పున్నయ్యగార్లు గలరు- ఈముప్పురాంధ్రులుఆంధ్రరాష్ట్రంలో గాక అన్యరాష్ట్రములలోనివసించుచు ఆంధ్ర ప్రశస్తి దేశం నలుమూలలా వెదజల్లిరి. అనేక ఉత్తమోత్తమ అధికార్య అనధికారపదవుల నలంకరించిరి. చినరాపూరి యజ్ఞేశ్వర చింతామణిగారు అలహాబాదులో లీడరు పత్రికా సంపాదకులుగానుండి స్వాతంత్ర్యోద్యమములో అనేకసార్లు కారాగారక్లేశమునభవించి నిర్భయుడై ప్రతివాది భయంకరుడుగా నుండెను. తుదకు ఆయన వుత్తరప్రదేశ్‌లో మంత్రిపదవినికూడ నలంకరించెను. ఈడ్పుగంటి రాఘవేంద్రరావుగారు బ్రిటిషు యుగంలో ముఖ్యప్రదేశానికి గవర్నరైనారు. ఆయన అధికార నివాసం మీద ఇంగ్లీషుజండాయెడగా ఆయన గవర్నరుగా గాంధీటోపీధరించేవారు తన వాక్పటిమచే శ్రీవ్యుమహాశయుని అనేక వివాదాంశములలో వోడించెను. కోటంరాజు పున్నయ్యగారు పేరెన్నికగన్న పత్రికా రచయిత. వీరు మనరాష్ట్రంలోగాక అన్యరాష్ట్రాలలోను అందులోను సుదూరంగా వున్న సింధురాష్ట్రంలో పత్రికా రచయితగాపేరొందిరి.సింధు అజ్ఞాతరు పత్రికకు సంపాదకులుగానుండిఆంధ్ర తేజమును ఉత్తరాదివారికి వినిపించిన మహాశయుడు.

(ఇంకావుంది)

కొత్త రాష్ట్రాలు: జనాభా నిష్పత్తి

న్యూఢిల్లీ, అక్టో 22

కొత్త రాష్ట్రాలు అమలులోకి వచ్చినతర్వాత రాష్ట్రాల పునర్నిర్మాణపు శాసనంలోని ఒక నిక్షేపమేరకు, ప్రస్తుతంవున్న రాష్ట్రాలకు, కొత్తగా ఏర్పడబోయే రాష్ట్రాలకు జనాభా నిష్పత్తిని కేంద్ర ప్రభుత్వ దేశీయ మంత్రిత్వ శాఖ అక్టోబరు 17వతేదీ భారత ప్రభుత్వ అసాధారణ గెజెటులో ప్రకటించింది.

ప్రస్తుత రాష్ట్రం	కొత్తరాష్ట్రాలలో జనాభా నిష్పత్తి
బొంబాయి	బొంబాయి 65 51, మైసూరు 14.28 రాజస్థాన్ 0.15
హైదరాబాదు	ఆంధ్ర ప్రదేశ్ 57.64;బొంబాయి 27.19 మైసూరు 14 7
మధ్యభారత్	మధ్య ప్రదేశ్ 99 62; రాజస్థాన్ 0.38
మధ్యప్రదేశ్	మధ్య ప్రదేశ్ 64 20;బొంబాయి 35.80
మద్రాసు	మద్రాసు 81.40, కేరళ 14.43; మైసూరు 4.11, పియూనియన్ 0.06
రాజస్థాన్	99 37; మధ్య ప్రదేశ్ 0.63
తిరువాన్కూర్-కొచ్చిన్	కేరళ 90.45 మద్రాసు 9 55.

ఢిల్లీ హోమ్యోపతిబిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబరు 22

ఢిల్లీహోమ్యోపతిక్ బిల్లు 1956కు రాష్ట్రపతి ఆమోదం లభించింది.

ఢిల్లీరాష్ట్రంలో సాగా ప్రచారంలో ఉన్న హోమ్యోపతి వైద్య విధానం నియమబద్ధంగా నడిచేందుకు యీ బిల్లు ఉద్దేశించబడింది.

సర్వసత్తాక ప్రజాస్వామిక ప్రభుత్వాలే ప్రపంచప్రజల లక్ష్యాలు

పోలెండ్ ప్రజానీకం తమలక్ష్య సాధనకు శాంతియుతంగా పాటుపడాలని

శ్రీ డల్లెస్ ఆశాభావం

వాషింగ్టన్ అక్టోబర్ 22

అమెరికా విదేశాంగమంత్రి శ్రీజాన్ ఫాస్టర్ డల్లెస్ గతరాత్రి ఇక్కడ పెలిపిజ్ ఇంటర్వ్యూలో ప్రసంగిస్తూ ప్రస్తుత పరిస్థితులదృష్ట్యా పోలెండులో స్వతంత్ర కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వం ఏర్పడాలని అమెరికాప్రభుత్వం ఆశయమని అభివ్యక్త పరచారు. విశాలమగు రష్యాసామ్రాజ్యాన్ని కదిలించి స్వతంత్ర ప్రతిపత్తిని నిలుపుకోగల కమ్యూనిస్టు రాజ్యాలు ఏర్పడాలంటే అవి ప్రత్యేక ప్రభుత్వాలనేఏర్పరచుకొనడం సమంజసమనీ, ప్రజాస్వామ్య ప్రభుత్వాల నిర్మాణం క్రమేణ ప్రపంచమంతా వ్రబలిపోవడం తమ ప్రభుత్వ ఆశయమనీ శ్రీడల్లెస్ఉద్ఘాటించారు. శ్రీడల్లెస్ విలేఖరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ ప్రస్తుత పరిస్థితులదృష్ట్యా పోలెండ్‌లో 'రక్త ప్రక్షాళనం' జరుగుతుందని తానువిశ్వసించడంలేదని శ్రీడల్లెస్ వ్యక్తపరచారు. పోలెండ్‌లో నియంతృత్వ పోకడలను సడలింపజేయడానికి జరుగుతున్న ప్రయత్నాలనుపరస్యావచారి సైన్యం సహాయంతో అణచివేస్తుందనడానికి ఆస్కారంలేదు. పోలెండ్‌లో జరుగుతున్న ప్రజాఉద్యమం ఫలప్రదం కావడానికి కొన్నిరోజులు పడుతుందని శ్రీడల్లెస్ తమ ఆశాభావాన్ని వ్యక్తపరచారు. పోలండ్ ప్రజానీకంలో జాగృతి నశించకుండా అమెరికా ప్రభుత్వం శాంతియుత సాధనములద్వారా ప్రచారమును కొనసాగిస్తుంది. ఈవిషయంలో ఇతర రాజ్యాలజోక్యం అంతర్జాతీయ న్యాయసూత్రాలకు భంగకరం కాబట్టి అమెరికా ఇందులోజోక్యం కలిగించుకోదని శ్రీడల్లెస్ అభివ్యక్త పరచారు.

మల్లీ ఐక్కు బుల్గానిన్ లేఖ

అణ్వస్త్రప్రయోగాల ఆపుదలపై

పారిస్, అక్టోబర్ 22

రష్యాప్రధాని బుల్గానిన్ నిన్న బిసెన్‌హోవర్‌కు ఒక లేఖ పంపాడని అందులో అణ్వస్త్ర ప్రయోగాలను ఆపుచేయడానికి రష్యా అమెరికాతో తక్షణ ఒడంబడికకుబయపడినదానికి సంసిద్ధమేనని తెలియబరిచాడని టాస్ వార్తా సంస్థ భోగట్టాఇస్తున్నది.

ఈలేఖను సోవియట్ రాయబార కార్యాలయ కౌన్సిలర్ ఆండ్రీ ఎం. కెడోవిస్కీ అమెరికా స్టేట్ కార్యదర్శి జాన్‌ఫాస్టర్ డల్లెస్‌కు అందజేశాడట.

రాష్ట్రపతి సందేశం

తృతీయ అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 22

అక్టోబర్ 22వ తేదీన యిక్కడ ప్రారంభం కానున్న తృతీయ అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవాల సందర్భాన రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ యీ క్రింది సందేశాన్ని పంపించారు.

మన జాతీయ పునర్నిర్మాణానికీ, యువజన జీవితానికి ప్రతీకమైన ఈ యీ యువజనోత్సవాలు విశ్వవిద్యాలయాలలో, అంతకంతకు ఆదరణ పాత్రమౌతున్నందుకు సంతోషిస్తున్నాను. 31 విశ్వ విద్యాలయాలకు చెందిన యువతీయువకులు యీసారి సమావేశములో పాల్గొనడం నిజంగా ముదావహం. ఇట్టి సోదరులు విశ్వ విద్యాలయ విద్యార్థుల వికాసానికీ, ఆత్మవిశ్వాసానికి దోహదం చేయడమే కాకుండా వారిని దేశభక్తులయిన పౌరులుగా తీర్చి దిద్దడానికి తోడ్పడతాయి. ఈ ఉత్సవములో పాల్గొన్న 1000మంది విద్యార్థులకు సుఖసౌభాగ్యాలు అభ్యుదయ పరంపరాభివృద్ధి కలుగాలని ఆశాంక్షిస్తూ వారికి నా అభినందనలు అందచేయగోరుచున్నాను.

ఈ వారంలోనే మంత్రివర్గం స్థిరీకరణ

కర్నూలు, అక్టోబరు 22

శ్రీ నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ నూతన మంత్రివర్గం నవంబరు 1వ తేదీన హైదరాబాద్‌లో ప్రధానినెహ్రూ సమక్షాన ప్రమాణస్వీకారం కావించ గలడు-

ఈ వారములోనే శ్రీ సంజీవరెడ్డి తన మంత్రివర్గాన్ని స్థిర పరుస్తారు. ముఖ్యమంత్రి ఆంధ్రనుండి ఎన్నికైనందున ఉపముఖ్యమంత్రి తెలంగాణంనుండి తీసుకోబడుతారు.

శ్రీ కృష్ణమీనన్ ఢిల్లీకి రాక

తాను జనీవాకు వెడుతున్నదీ లేనిదీ తేల్చిచెప్పలేదు

న్యూఢిల్లీ, అక్టోబరు 22

నేడు ఇక్కడికి తిరిగి వచ్చిన కేంద్రమంత్రి శ్రీ వి- కృష్ణమీనన్ ను విమానాశ్రయంలో విలేఖరులు చేసిన ప్రశ్నలకు అసంతృప్తంగా ప్రత్యుత్తరమిస్తూ తాను సూయజ్ కాలువ పరిష్కారంపై ఏమీ నూతన ప్రతిపాదన కావించనట్లు వ్యక్తపరచారు. తాను యిక్కడ కొద్దిరోజులపాటు ఉండి తదనంతరం జెనీవాలో జరుగు సమావేశంలో పాల్గొనడానికి వెళ్ళుతున్నట్లు విమరూఢిగా సమాధానమివ్వలేదు. శ్రీ మీనన్‌ను విమానాశ్రయంలో ఆ ప్రశ్న నిరసడానికి ఈజిప్టు దౌత్యప్రతినిధి డా॥ మహమూద్ కమూల్, ప్రస్తుత బ్రిటన్ హైకమిషనర్ సుడాన్ ప్రతినిధి శ్రీసయ్యిద్ అబ్దుల్లా, ఇండియా విదేశాంగ కార్యాలయకార్యదర్శి శ్రీ యస్. ఆర్. పిళ్ళై గారలు హాజరయ్యారు.

కిన్వత్-అంకుశేశ్వర్ రోడ్

పి. డబ్ల్యు. డి. మంత్రిచే ప్రారంభోత్సవం

ఆదిలాబాద్, అక్టో 22

ప్రమాదకరమైన కొండలు లోయలద్వారా కిన్వత్ నుండి అంకుశేశ్వర్‌కు ఒకరోడ్డును భారతసేవక సమాజం ఆధ్వర్యాన ఆదిలాబాద్ జిల్లా ప్రజలు నిర్మించగలిగారు.

శుక్రవారం నాడు లాంఛనప్రాయంగా ఈరోడ్‌కు పి- డబ్ల్యు- డి- మంత్రి శ్రీ జి- ఎస్- మేల్కోటే ప్రారంభోత్సవం జరిపారు- దీని నిర్మాణానికి 20వేలు ఖర్చుఅయింది.

భారత సేవక సమాజం ఆధ్వర్యాన జరిగిన యీ రోడ్ నిర్మాణం గ్రామాల్లో రవాణా సౌకర్యాలను అధికంకావిస్తూ గ్రామీణ రైతులకు లాభదాయకంకాగలదని మేల్కోటే అన్నారు-

తరువాత మంత్రి 1300 జనాభాలో ఉన్న ఆదర్శగ్రామం మండలిని దర్శించారు- పాఠశాల భవనం మరమ్మతు కాయిన కాయ్యి రూపాయలకు విరాళ మిచ్చారు.

ఆంధ్ర బాలానంద సంఘం

నేడు శ్రీమతి దుర్గాబాయి గారిచే ప్రారంభోత్సవ

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

బుధవారం, అక్టోబరు 24

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి) 7-00 తె-వా, 7-15 కార్యక్రమ వివరణ ది. రత్నమాచారి 7-45 క- వా, 8-00 అ-వా, 8.15 హిం-వా, 8-30 ఖయాల్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 ఫూల్ (రి) 12-50 మ-వా, 1-00 సితార్ (రి), 1-10 గానమంజరి (రి), 1-50 తె.వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 గీతావళి: ఇ. శ్యాసుందర 5-40 స్థానిక వర్తమానములు 5-45 కర్ణాటక సంగీతసారం 6 00 కన్న డ, కార్యక్రమం 5-30 గ్రామసీమ చిన్నయ్యచెరువు నాటిక రచన: జి. సత్యనారాయణ 7.00 తె-వా, 7-15 న్యాయశాస్త్ర రంగమున ఇక్యరాజ్య సమితి కార్యకలాపాలు ప్రసంగము, డాక్టర్ కె కృష్ణరావు (విజయవాడ నుండి రిలే) 7-30 ప్రసంగము (హిందీ) 7-45 గీతమాలిక (రి) 8-00 అన్యుల రాగ 8 30 జాతీయ కార్యక్రమం, ఆంగ్లంలో ఢిల్లీనుండి ప్రసంగం రిలే. 8-50 గీతావళి: ఇ. శ్యాసుందరి 9-00 ఆం-వా, 9-15 మ-వా 9.30 జ్యోత్స్న నాటిక, హిందీ మాతృక. సుమిత్రానందన్ పంత్ నాటిక 10-30 ప్రసార సమాప్తి.

సుప్రవర్దీ - చే సమాలోచనలు

హ్యారిస్, అక్టో 22

పాకిస్థాన్ ప్రధాని సుహ్రావర్దీ నిన్న మూడవసారి చైనా ప్రధాని చౌఎన్‌లైని కలిసి మాట్లాడారు.

నిన్న సుహ్రావర్దీచైనాప్రధాని కర్మాగారానికి వెళ్ళి అక్కడి పని పరిస్థితులను పరిశీలించారు.

చైనా ఉపప్రధాని హెలాంగ్‌తో కలిసి సుహ్రావర్దీ పెకింగ్ అవలంబించిన పంటకుల సహాయములనుకూడా సందర్శించారు.

సూయజ్ శాంతి యుత పరిష్కారం

శ్రీ కృష్ణమీనన్ ఆశాభావం

బొంబాయి, అక్టో 22

కేంద్రమంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ నిన్న సాయంత్రం యిక్కడికి కెయిరోనుండి వచ్చి యీ ఆదివారం ఢిల్లీ వెళ్ళిపోయారు.

ఆయన ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ సూయజ్ సమస్య శాంతియుతంగానే అన్ని పక్షాలకు సంతృప్తికరంగా పరిష్కారం కాగలదని ఆశాభావం వెల్లడించారు.

కాను అన్ని దేశాలలోను లాంఛన ప్రాయంగా సంప్రదింపులు జరిపానని అవి సూయజ్ సమస్య పరిష్కారానికే దారితీయగలవని మీనన్ ప్రస్తావించారు.

సూయజ్ సమస్యకు సంబంధించిన ఆయా దేశాలు యీవిషయంలో పరస్పరం సహకారం నెరపుకొనాలనికూడ ఆయన అన్నారు.

ఈనెలాఖరున జెనీవాలో విదేశాంగ మంత్రుల స్థాయిలో జరిగే సూయజ్ సమావేశంలో పరిష్కారానికి సంపూర్ణ ప్రయత్నాలు జరుగగలవని మీనన్ అన్నారు.

ఇంకా విమర్శించినా వ్యాఖ్యానిస్తానా అనగా ఆయన జెనీవాలో ఆసమస్యకు చెందినవారే నేరుగా దర్శించుకొన బోతున్నప్పుడు కాను వ్యాఖ్యానించటం అసమంజసం అగలదన్నారు.

తృతీయ వార్షిక రేడియో సంగీత సమ్మేళనం

న్యూఢిల్లీ, అక్టో 22

మూడవ వార్షిక రేడియో సంగీత సమ్మేళనానికి రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాదు అక్టోబర్ 27న సమర్పిస్తారు.

హిందూస్థానీ కర్నాటక సంగీతాలలో ఢిల్లీ, మద్రాసు కేంద్రాలలో జరుపబడినపోటీలందు గెలిచిన వారికాయనబహుమతులందించిపెడ్తారు

గ్రామ వార్తలు

దేవరకొండ వార్తలు

దేవరకొండ, అక్టో 21

దేవరకొండ హైస్కూల్ బిల్డింగ్ నిల్‌నిలాలో శ్రీ నల్లగొండ కలక్టరు గారు డిస్ట్రిక్టుబోర్డుమంజి కొంతడబ్బు సహాయము చేయగలందులకు కమిటీలో రెజొల్యూషన్ పాస్ చేయించి యుండిరి. శ్రీ కలక్టర్ గారు డబ్బు లొందరగా యిప్పించిన యెడల పర్యిలు పగముదబ్బయిచ్చి తొందరగా పని తక్కిల్ చేయిం చుటకు హైస్కూల్ కమిటీవారు సిద్ధంగా నున్నారు. దేవరకొండలో ఈ 2, 3 తేదీలనుంచి 4, 5తేదు కలరానుంచి మృతినొంది యుండిరి. శ్రీ స్థానిక డాక్టరుగారు నల్లగొండ సివిల్ సర్జన్ గారు మరియు వారిసిబ్బంది ముందులు, టీకాల విషయములో శ్రద్ధ వహించి పనిచేస్తున్నారు. యీ సంవత్సరము యీ కాలూకాలో సజ్జ, జొన్న పైర్లు అతివర్షాలవల్ల మొత్తం పోయినవి. పరిదేలా పురు గు వల్ల నష్టము అయినవి. ఇట్టి విషయమై ప్రభుత్వము వారు తగు సహాయము చేయగలరని దేవరకొండ కాలూకా పర్యిలు ఆశిస్తున్నారు.

విజయదశమి రోజు కమ్యూనిస్టుల దౌర్జన్యము

భువనగిరి, అక్టోబరు 21

కొందుగుల గ్రామములో దసరా రోజు ప్రజలందరు ఆ యా ధ పూజ చేయు స్థలములో సమిగూడిన సందర్భంలో కమ్యూనిస్టునాయకులయిన శ్రీ నారాయణరెడ్డి, గో పా ల రెడ్డి గారలు, కొందరుగుండాలను తయ్యారుచేసి ఆకారముగా కట్టబెట్టి జాతీయ ఝుండాకు బదులు తమ పార్టీకి సంబంధించిన ఝుండాను ఎగురవేయవలెనని ఒక్రొత్త సమస్య లేవదీసి నశాలమున కార్యభంగము కలుగచేసిరి. కాని ప్రజలందరు, కడుపీకతో శాంతపరచి, జాతీయ ఝుండానే ఎగురవేసిరి. తర్వాత పర్యిలందరు తిరిగి పుర్తై బయలుదేరుచుండు పై నాయకులు, వారిఅనుచరులు కర్రలతోవచ్చి ఉద్రేకముతో పార్టీ నినాదాలు చేసి అన్యాయముగా, బి. రాం కుందారెడ్డి, కంచర్ల రాంచంద్రారెడ్డిగార్లను కొట్టిరి. ఈ అలజడి వలన తిరిగింపు ఆగిపోయినది.

తర్వాతకమ్యూనిస్టులదౌర్జన్యవిధులలో పండుగ కార్యక్రమమునకు బదులు పార్టీ మీటింగులు మరియు నినాదాలు చేసిరి. మరునటి దినమున శ్రీఅరుట్ల రాంచంద్రారెడ్డిగారువచ్చి పార్టీసభ్యుల నిర్వహించిన సభలో తమ పార్టీని వారినినుర్తిస్తూ గ్రామస్థులందరిని విమర్శించి గ్రామములోఅశాంతి కలిగించిరి-

రాజవరం గ్రామప్రజల ఇబ్బందులు

రాజవరం, అక్టో 21

1357 ఫసలీలో పేదలనగ పిండి తకావీలై తీసుకొని పొలములలో పాడినాము- తదుపరి కమ్యూనిస్టుల కత్తిదెవలన ఇండ్లు పుటలను విడచి తలదాచుకొనుటకు పేరే ప్రాంతములకు పోయినాము- కమ్యూనిస్టులు దాదులు జరిపి (ఇద్దరు) వ్యక్తులను హత్యచేసి మా ఇండ్లుదోచి, కాల్చి, పశువులనుతోలుకొని వంటలను లూటి చేసినారు- యాక్షన్ తదుపరి మేము పై విషయములను తెల్పుచూ తకావీ మాఫీ ఇప్పించుటకు కోరినాము- అన్నపురువున్న తహశీలిదారుగారు మా పరిస్థితులను విచారించి పైలులో మా ఫీకొరకు బ్రాసినారు. నాటినుండి నేటివరకు దాదాపు అన్నికచేరీలలో పదుల లెక్కలలో అర్జీలుఇచ్చితిమి- ఏ ఒక దానికి సమాధానము లేదు- ఏ కారుబాయి చేయబడలేదు. తుది తీర్పు 28-9-56 నాడు కలెక్టరుగారు చేసిన దానినకలు తీసుకొని మురాఫా చేయుటకు ఉద్యుక్తులమై ఈ నెల 15వ తేదీన వినతి చేయగా సంబంధములేని పేరే విషయము తెలుపుచూ పైసాయిస్ ఇవ్వబడినది. దీనివలన మాకు సకలు దొరకక మురాఫా చేయవీలులేకుండ అయినది- అప్పులు దోకుతోగా మిగిలిన పశువంపదను ఇప్పుడు అమ్మేస్తూ బతుకుగొడ్లకాపు పకు దారితీయుచున్నారు.

అభ్యుదయ గ్రంథాలయ స్థాపన

శిరువనగండ్ల, అక్టో 21

శిరువనగండ్ల గ్రామప్రజలు నాల్గు సంవత్సరముల కృషి ఫలితంగా 14 అక్టోబర్ 1956 నాడు గ్రంథాలయమును స్థాపించుకొనగలిగారు. గ్రామ యువకులు ఆనాడునమావేశమై గ్రంథాలయనిర్వహణానంపుమును ఈ కింది వారితో నిర్మించుకొన్నారు. శ్రీగార్ల పాటి యల్లారెడ్డిగారు, అధ్యక్షులు శ్రీనారాయణ లచ్చిరెడ్డిగారు, కార్యదర్శి శ్రీనారాయణ వెంకటరెడ్డిగారు, కోశాధికారి శ్రీ గార్లపాటి కొండారెడ్డిగారు, ఆర్గనైజరు శ్రీఅల్వాల్‌రెడ్డిగారు, శ్రీరామకృష్ణా రెడ్డిగారు, శ్రీ కోట్ల నారాయణ రెడ్డిగారు, శ్రీ నారాయణ రామదేవ రెడ్డి గారు సెంబరలను పనిచేసేటు మంది సభ్యులుగా ఎన్నుకొనబడ్డారు.

ఈ కార్యనిర్వహణకు శ్రీ నారాయణ జోగిరెడ్డిగారు అవిరళమైన కృషిచేసి గ్రామవాసుల వద్ద విరాళములు పోగుచేసి గ్రంథాలయ భవనమును నిర్మించినారు.

గ్రంథాలయ నిర్మాణమునకై విరాళరూపముగా సహాయము చేసిన దాతలు:

నారాయణ వెంకటరెడ్డి రు. 25 నారాయణబుచ్చిరెడ్డి రు.15, వెల్దండ నారాయణరెడ్డి రు. 50, నారాయణ లచ్చిరెడ్డి రు.25, నారాయణ బుచ్చిరెడ్డి రు. 20, ఇట్టెంఎల్లారెడ్డి రు.42, సిరిందాస్ నారాయణ రు. 10, గార్లపాటి రెడ్డారెడ్డి రు. 4, నారాయణ వెంకటరెడ్డి రు- 20, గార్లపాటి వర్సంపారెడ్డి రు. 20, నారాయణ వెంకటపతి రు 15, నారాయణచెల్లారెడ్డి రు.15, యాదర్ల వెంకటరెడ్డి రు.30, లత్తిసత్యల్లారెడ్డి రు.30. నారాయణ చినవర్వతరెడ్డి రు.20, నారాయణ ఎల్లారెడ్డి రు. 25; వంగాల చెన్నారెడ్డి రు. 20, కప్పుసత్తు దిన పాపయ్య రు. 40 వర్సు రామయ్య రు 25, తుర్కపల్లి లక్ష్మయ్య రు. 50, సింగులు, క, లక్నో (లంబాడ) రు.50, దెందక ఎల్లయ్య రు.50, నారాయణ పాపిరెడ్డి రు. 81, గార్లపాటి రామచంద్రారెడ్డి రు 25, నారాయణ రాంరెడ్డి, రు. 30, ఇతర సభ్యులు కొందరు రు. 230

భారతీయ మహిళా సమాజం

కరీంనగర్, అక్టో 22

భారతీయ మహిళా సమాజము కరీంనగరం తరపున ఆంధ్ర సారస్వత పరిషత్తువారి అన్ని తెలుగు పరీక్షలకు దక్షిణ భారత హిందీ ప్రచారసభ మద్రాసువారి అన్ని హిందీ పరీక్షలకు సంస్కృత పరీక్షలకు శిక్షణ యివ్వబడుచున్నది. చాలమంది మహిళలు పరీక్షలకు హాజరు అగుచున్నారు-

సహకారు నేయట, మిషన్ కుట్టుట, అల్లిక పనులందు చాలమంది మహిళలుచేరి తగిన యోగ్యతను పొందుచున్నారు.

మహిళలు యీ సదవకాశమును పోగొట్టుకొనరని యీ సమాచారము ఆశించుచున్నది

హిందీ సప్తాహము

కరీంనగరం, అక్టోబరు 22

ఈనెల మొదటి వారంలో హిందీ ప్రేమి మండలి యాజమాన్యమున హిందీసప్తాహం జరిపింపబడినది. శ్రీరాధజన్మదినము, గాంధీ జయంతి, విద్యార్థి, మహిళా సదస్య, ప్రాంతీయ భాషా, సాంస్కృతిక దినములు జరుపబడినవి. పైనభలందు డా. వేలూరి పార్థసారథిగారు అధ్యక్షత వహించిరి. పురప్రముఖులు మహిళలు, విద్యార్థులు పాల్గొని జయప్రదము గావించిరి గాంధీ జయంతి దినమున ఖాదీ భాండార్ మేనేజరు శ్రీ రామారావు సహకారుల సహాయముతో సూత్రయజ్ఞము జరుపబడినది గీతాపారాయణం, రామభజనలు శ్రీమతి నాగలక్ష్మమ్మగారు మహిళాసభ్యులు కరపు మహిరంగ సభ, పీరలకన్నదానము జరిపిరి. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వక్తృత్వపోటీలు జరుపబడినవి- 25 రూ॥ చరకు పుస్తక రూపమున బహుమతులు పంచబడినవి.

సహాయ కార్యదర్శి శ్రీ చంద్రభట్ట వీంభ దరావుగారి వందన సమర్పణంతోలో సభలు జయప్రదముగా ముగిసినవి.

కుట్టు యంత్రాలు

అద్దె కొనుగోలు పద్ధతి

న్యూఢిల్లీ, అక్టో 22

తక్కువఆదాయ వర్గాలకుచెందిన స్త్రీలకు అద్దెకొనుగోలు పద్ధతి క్రింద కుట్టు యంత్రాలను సప్లయి చేయడానికి కేంద్ర వాణిజ్య పారిశ్రామిక మంత్రిత్వశాఖ తలపెట్టిన పథకాన్ని కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ శాస్త్రీనంక్షేమ సలహాసంస్థల దృష్టికి తెచ్చింది. ఈ పథకాన్ని నిర్వహించే టటువంటి జాతీయ చిన్నరకం పరిశ్రమలసంస్థ ఈ పథకాన్ని కేంద్ర సాంఘిక సంక్షేమసంస్థ శాలూకు శాఖలు వినియోగించుకోడానికి ఆమోదించింది.

ఈ పథకం క్రింద చిన్నరకం పరిశ్రమలసంస్థ ఆమోదించిన ప్రత్యేక రకాల కుట్టుయంత్రాలు దరఖాస్తుదారులకు యివ్వబడతాయి. ఈ యంత్రాన్ని అద్దెకు తీసుకునేవారు, ఆ యంత్రం ఖరీదును కొద్ది మొత్తం నెలసరి వాయిదాలలో చెల్లించాలి ఆ యంత్రం ఖరీదు చెల్లించబడగానే ఆ కుట్టు యంత్రం ఆ దరఖాస్తుదారుని పేరుకు మార్చబడుతుంది. ఆ కాకీ తీరవరకూ ఆ యంత్రం ఆ సంస్థదే.

దరఖాస్తుదారులకు సిఫారసు చేసేముందు నెలసరి వాయిదాలను సక్రమంగా చెల్లించగలరోలేరో ముందుగా పరిశీలించి సిఫారసు చేయాలని రాష్ట్ర సలహా సంస్థలను కేంద్రసంస్థ కోరింది. ఆ యంత్రాన్ని దరఖాస్తుదారుకు చేర్చేబాధ్యత సలహా సంస్థలదే. ప్రతి నెలా దరఖాస్తుదారుల నుంచి వాయిదా మొత్తాలను వసూలు చేసి రాష్ట్రసలహా సంస్థలేక్షేచిన్నరకం పరిశ్రమల సంస్థకు అందచేయాలి.

ఈ పథకం క్రింద కొంత కృషి జరిగిన తర్వాత పగరకుటుంబసంక్షేమ పథకం క్రింద సహకార సంఘాలు నెలకొల్పబడతాయి. అట్టి సహకార సంస్థలకు కేంద్ర వాణిజ్య పారిశ్రామిక మంత్రిత్వశాఖ ఆర్థిక సహాయాన్ని కూడా చేస్తుంది.

రోజులు మారాయి!

అట్లీ దంపతులు, ఇండియాని

కలకత్తా, అక్టో 22

ఒకప్పుడు ఆతని రాకకు ప్రజలు ఇష్టపడలేదు. కాని యిప్పుడాతనిని హృదయపూర్వకంగా ఆహ్వానించారు.

నిన్న ఉదయం అట్లీ దంపతులు కలిసి బెంగాల్ సెక్రటేరియట్‌కు వచ్చినప్పుడు ఆ హ్వానిస్తూ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ ఈ అభిప్రాయం వెల్లడించారు.

1928లో సైమన్ కమీషన్ సభ్యుడుగా వచ్చినప్పుడు డా॥ బి. సి. రాయ్‌కూడా అట్లీకి నల్లజండాలు చూపినవారే!

కాశ్మీర్‌లో వెనుకబడిన తరగతులు

అభివృద్ధికి 50లక్షల పథకం

శ్రీనగర్, అక్టో 22

కాశ్మీర్‌లోగల షెడ్యూల్డు తరగతులు, వెనుకబడిన తరగతులవారిని అభివృద్ధికి తేవడానికిగాను కాశ్మీర్ ప్రభుత్వం త్వరలో 50లక్షలరూపాయలనుకేటాయిస్తూ ఒకస్కీమునుఅమలు జరుపదలుస్తున్నది.

ఈవిషయాన్ని విలేకరుల గోష్ఠిలో ప్రస్తావించి ఆర్థిక మంత్రి శ్రీగిరిధర లాల్ డోగ్రా వెనుకబడినతరగతుల వారి అభివృద్ధికోసం ఇండ్లులేనివారికి ఇండ్లు కట్టించి యివ్వబడుతాయనీ, చిన్నతరహా పరిశ్రమలు చేపట్టబడతాయనీ, విద్యాప్రత్తి కేంద్రాలూ సాంఘిక సంక్షేమ కేంద్రాలూ ఏర్పాటుపుతాయనీ పేర్కొన్నారు.

సంచార వైద్య శాలలను కూడా ఏర్పాటు చేయాలని తలపెట్టబడింది.

పెండి, బంగారు ధరలు

సమస్త్రాల రామాపులు గారి పంచ్రయ్య దుకాణం.

సికింబర్ బజార్

టెలిఫోన్ నం.4890.

హైద్రాబాదు, అక్టోబర్ 22

బంగారం	103-4-0
అశోకచక్ర	102-12-0
నవరత్న	67-8-0
పెండి 100 తు॥	172 0-0
దిల్లర	1-12 0

వాడవేయ్యవ్యాపారరేటు

గుబ్బాబుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నం. 4941

(కర్దాను రేటు)

హైద్రాబాద్, 22-10-1956

120 రేట్లు పల్లా ఒక్కంటికి

వొడ్డు బియ్యం	50-8-0	53-8-0
సంబర్లు	55 0-0	57-0-0
సాంబర్లు	61-0-0	65-8 0
జాకలు	42-0 0	45-0-0
వరంగల్ సాంబ	64 0-0	67-0-0
కందులు పెద్దవి	47-0-0	48 0-0
కందులు చిన్నవి	41-0-0	43-0-0
మినుములు	50-10-0	53-8-0
సెనగలు	40 0-0	43 0-0
పెస్లం	40 0-0	48-0-0
పెల్లజొన్నలు	47 0 0	53-0-0
కర్చజొన్నలు	38-0-0	41 0-0
మిరపకాయలు	180-0-0	250-0-0
కొత్తమిర్చి	155-0-0	180-0-0
వనుతి	55-0-0	75-0-0
పసర్లు	47-0-	48 5-0
అల్లిగడ్డ కొత్తది	9-0-0	15 0 0
పుల్లిగడ్డ పాతది	16-0-0	25-0-0
చింతపండు కొత్తది	44-0-0	60-0 0
కుసుములు	37-0-0	39-0 0
యెర్రనువ్వులు	86-0-0	97-0-0
తెల్లనువ్వులు	100-0-0	130-0-0
ఇలాతివలుకులు॥ (సం॥ 1.3)		47-8-0
శోభనకర్పూరి (సం॥13)		89-8-0
ఆముదాలు	56-0-0	56-4-0
పెద్దకందిపప్పు	60-0-0	61-0-0
చిన్నకందిపప్పు		55-0-0
శనగపప్పు		54-0-0
ఎనరపప్పు	65-0-0	68-0-0
మినుపపప్పు	72-0 0	74-0-0
లంకపిండి		46-0-0
ధనియాలు	56-4-0	60 0 0
పులువలు	25-4 0	25 8-0
12 రేట్ల మడుపు		
అల్లం	3-8-0	4-0-0
యాల్లిగడ్డ	7-12-0	9-0-0
పలుగ్రనూనె		15 0-0
ఆలుగడ్డ		4 0-0
40 రేట్ల మడుపు		
నెయ్యి	115 0-0	130 0-0

ఈ ప్రకారము ఈరోజు అయిన ధరలు వ్రాయబడినాము. గిట్టిన సరుకులు పంపబడును- కొనుక్కోవచ్చును-

మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు

శ్రీ వి. వెంకటప్ప ఏకగ్రీవంగా ఎన్నిక

బెంగుళూరు, అక్టో 22

మైసూర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా శ్రీ వి- వెంకటప్ప నేడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు- నేడు బిరు పొరుగు ప్రాంతాలనుండి వచ్చిన సభ్యులు ఇక్కడ శ్రీ యస్- దేవన్నయ్య అధ్యక్షతలో సమావేశమై శ్రీ వి- వెంకటప్పను ఎన్నుకున్నారు- అధ్యక్ష పదవికి పోటీలో అధ్యక్షుడు, శ్రీ దేవన్నయ్య ఆహ్వానించగా కర్నాటక కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ సి- జె- అట్లీ శ్రీ వి- వెంకటప్ప పేరును ప్రతిపాదించారు- హైద్రాబాదు కర్నాటక నిధ్యుడు శ్రీ అన్నారావ్ గణముఖ బలపరిచారు- అధ్యక్షుని కోరకు ఇతరు తెల్పారి పేరూ ప్రతిపాదించబడకపోవుటవల్ల శ్రీ వి- వెంకటప్ప ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు అధికారికంగా ఇక్కడ తెలుస్తున్నది-

ముసుపు

"కాంతులు తళతళగా మెరుగుతూందేవి

ఇప్పుడు

వామ్ వెల్ బార్ సోప్ పరిశుద్ధ నైలుమూలకు బట్టలూ శుభ్రంగా ప్రకాశించి కాంతులు, నుంజటమూ అత్యుత్కర్షతతోంచా నే సంతోషంగా ఉత్సాహపరుచు పోలీసా నిత్యపడుతున్నది.

అందుచేత వామ్ వెల్ సబ్బు మీ బట్టలను చాలా బాగా ఉతకబడేటు కాక, అవి కాలకాలంలు పని చేయుటకు కూడా తోడ్పడును.

కేరళ వామ్‌వెల్ బార్ సోప్

WASHWELL BAR SOAP

కేరళ సోప్ ఇండస్ట్రీస్,

కోచిన్.

మద్రాసు ప్రభుత్వ పారిశ్రామిక, వాణిజ్యశాఖలోని ఒక విభాగం

దీపావళికి మీకు కావలసిన దుస్తులకు

దయ చేయండి

నీలకంఠం నరసింలు

క్లాత్ మర్చంట్, సుల్తాన్ బజార్

(కోఠిదగ్గర) హైద్రాబాద్-(ద) ఫోన్: 4907.

పీల్కు, జార్జెట్, క్రేప్, నూలు చీరెలు

(5 గం॥ నుండి 9 గం॥ వరకు)

లో నవీనరకముల గొప్ప స్టాకునుండి మీఅభిరుచికి తగినవి ఎన్నుకొనుడు మరియు బాత్ టవెలు తోవతులు బిన్నిక్లాత్ సూటింగ్స్ షర్టింగ్స్

A. A.

నేటి నుండి 25 వ తేది వరకు

తగ్గింపు ధరలపై సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటినీలు

శోభనాచల వారి

"పల్లెటూరి పిల్ల"

(తెలుగు)

తా, అంజలి, నాగేశ్వరావు, ఎస్. టి. రామారావు.

అశోక్ — హైద్రాబాద్.

(Trupix)

8 వ సంయుక్త వారము.

మోహన్ సేగల్ వారి 'స్వాధిల్లి'

తా॥ వైజయంతిమాల, కిషోర్‌కుమార్.

లిబర్టీ హైద్రాబాద్. రాయల్ హైద్రాబాద్.

నేడు 2 ఆటలు: 6-30, 9-30 గం॥

(Trupix) శ్రీ సిని కార్పొరేషన్ రిలీజ్-

6 వ సంయుక్త వారము

నవకేతన్ వారి 'ఘన్‌తూఫాన్'

తారాగణం:- దేవానంద్, శీలారమణి, కుమ్ కుమ్.

అశోక్ హైద్రాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

(Trupix) జగత్ పిక్చర్స్ విడుదల.

4 వ మహత్తర వారము

మహత్తర ఆకర్షక సాంఘిక చిత్రము చూచి ఆనందించండి.

ఆనందా వారి

'మేలు కొలుపు'

(తెలుగు)

తారాగణం: జమున, జి.వరలక్ష్మి, శ్రీరాం, సి.ఆర్ ఆర్,రమణారెడ్డి, కుటుంబరావు

సాగర్ హైద్రాబాద్. ప్యారమౌంటు సికింద్రాబాద్.

Trup ధ్రమియా రిలీజ్.

PURITY EFFICIENCY

సాఫీ దివ్యౌషధము!

సాఫీ

రక్తమును శుభ్రపరుచుటకు. దివ్యౌషధము

సాఫీ బాటిల్ వెల కేవలము 1 రు. మాత్రమే.

హామదర్ద దవాఖాన (రజి) ఢిల్లీ.

అహ్మద్ అండ్ కంపెనీ, డిస్ట్రిబ్యూటర్స్

హామదర్ద దవాఖాన (రజి) ఢిల్లీ హైదరాబాదు

MAHARANA DURBAR BATHI

MEDALS FAMOUS ALL OVER INDIA.

SHASTHA AWARDED GOLD

మీ యిల్లు బాగుపడాలంటే మస్తానే కాశాపూల మీ మనస్సు నొప్పాలంటే మస్తానా దర్ బత్తి నే వాడండి

మైసూర్ ఐ. ఆగర్ బత్తి వర్క్స్ సికింద్రాబాద్.

కట్ పీసులు

ధరస్వల్పము - మంచివి.

దీపావళి పండుగకు

నవీన నకములు తెప్పించబడినవి.

కోట్లు, బ్లౌజ్లు బుషర్టులకు ఉలెన్, సిల్క్ & నూలువి.

సరసమైన ధరలకు లభించును

ఆర్. పి. వర్మ పత్తర్‌గట్టి

(ఇంటి.) జనరల్ పోస్టాఫీసు ఎదుట, హైద్రాబాద్-

సమన్వితమైన సద్వర్తన

డూన్ పాఠశాలలో జనరల్ శ్రీ నగేశ్ ప్రసంగం

డెహ్రాడూన్, అక్టో 23

భూసైనా శాఖాధిపతి జనరల్ ఎస్-ఎమ్. శ్రీనగేశ్ యిక్కడ డూన్ పాఠశాల పట్టుదర్శన వత్సవాల సందర్భంలో అధ్యక్షోపన్యాసం చేస్తూ, డూన్ పాఠశాలలో విద్యార్థులకు కేవలం వారి స్వీయ ఔన్నత్యసాధనకోసం విద్యా బోధన చేయడంలేదని నమ్మదగిన వారుగా లోకమంతటా తమ విద్యాశక్తులను వారు సక్రమంగా నిర్వర్తించేటట్లు చేయడానికే యీ విద్య ఉద్దేశింపబడిందని ఉద్ఘాటించారు- ఆయనయింకా ఇలా అన్నారు:- డూన్ పాఠశాల మనకు ఒక పెన్నిధి కలుగజేసింది- ఇక్కడ అధ్యయనానికి వ్యాయామానికి సమాన ప్రాముఖ్యము యివ్వబడుతోంది; పదుగురికు సచ్ఛీలానికీ, విధిబాధ్యతల నిర్వహణకు, సంప్రదాయ సంరక్షణకు ఉత్కృష్ట సమన్వప్రాధాన్యం యివ్వబడుతున్నది- అంటే సమన్వితమయిన సమగ్ర సద్వర్తనకు అది పోత్రిచేస్తుంది ఈ పాఠశాలనుంచి ఉత్తీర్ణులయిన విద్యార్థులు సమాజంలో తమ తోటివారి సంపర్కంలో తమ విధి శాస్త్రములను సక్రమంగా నిర్వర్తించాలని కోరుతున్నాను- మహాత్ముల చరిత్రలను పఠించినట్లయితే మనకొక విషయం బోధపడుతుంది- మహాత్ములైనవారు సుదీర్ఘమయినా స్వార్థానికి ఎన్నడూ ప్రాముఖ్యం ఇవ్వలేదు పరిశీలనా, సమాజ సంక్షేమానికి తమ సర్వస్వం ధారపోశారు- ప్రజాసేవ పాఠశాలలో వారు ఆచారమయిన శిక్షణను ఋజుత్వాన్ని ప్రదర్శించారు- మన దేశంలో విద్యావంతులయినవారు కొద్దిమందే అడవిచేత మమాలుగా క్రియలను ఎంతో ప్రాముఖ్యం యివ్వబడుతుందని చేరవల్సి సమయంలేదు- మీ చారిత్రాన్ని ప్రమాణికమును పెంపొందించుకోవడం అవసరం- ఉత్తరోత్తరా మీరు వివృద్ధిని అవలంబించినా, సత్సంప్రదాయాలకు పాలవాలమయిన ఈ పాఠశాలలో మీరు పదువుకున్నారని విషయం మరవకండి. స్వార్థాన్ని తరిమివేయండి- జీవితాంతం పవాదరగా శీలురై వర్తించండి.

4 వ సంయుక్త వారము

ఏ. వి. యస్. వారి

"చోరి చోరి"

తా॥ నర్గిస్, రాజ్ కపూర్, భగవాన్, గోప్, ప్రాణ్, జానివాకర్, రాజ్ మెహర్.

ప్రభాత్

హైదరాబాద్.

అజంతా

సికింద్రాబాద్:

కర్నాటక ఫిల్మ్స్ రిలీజ్.

Trupix

5 వ వారము

రాజ్ కపూర్ వారి

"జాగ్‌తే రహో"

నటీనటులు: రాజ్ కపూర్, ప్రదీప్‌కుమార్, సుమిత్రాదేవి, పహారిసన్యాల్, నెమో, మోతిలాల్.

దిల్‌షాద్ హైదరాబాద్.

నవయుగ రిలీజ్.

దశాంశపద్ధతి- 1.

భిన్నత్వంలోనుంచి ఏకత్వం

కొలతలు, తూనికలు దశాంశ పద్ధతిని ప్రవేశపెట్టడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది భారతదేశమంతటా యీ దశాంశ పద్ధతిని ప్రవేశపెట్టి, ప్రస్తుతం వాడుకలోవున్న కొలమానాలను, తూనికరాళ్ళను క్రమంగా ఉపసంహరించడానికి తలపెట్టబడినబిల్లు పార్లమెంటు పరిశీలనలోవుంది-

భారతదేశంలో శేర్లు, మణులతెక్కల అన్నిరకాల అమలులో వున్నది- చిరకాలం, బెల్లం మొదలైనవస్తువులు మణులు తెక్కలోను పాలు శేర్లతెక్కలోను మనం కొనుక్కుంటున్నాము- రైలు ప్రయాణాలలో లగేజి మణులు తెక్కలోకి తూచబడుతున్నది- అయితే తనశేరుకు, మణులకు అన్ని ప్రాంతాలలోను ఒకే విలువవున్నదా అనదే ప్రశ్న? హుద్దానులో శేరుకు 24 తులాలు, మధ్యప్రదేశ్‌లో 40 తులాలు, బొంబాయిలో 80 తులాలు, వాడుకలో వున్నవి. ఈ విధంగా శేరుకు 8 తులాలనుంచి 112 తులాల వరకూ విలువ వుంటున్నది ఒకే రాష్ట్రంలోని జిల్లాలోను, ఒకే జిల్లాలోని శేర్లకు తూకాలు తూకాలలోనూ, శేరు విలువలో యీ తేడాలు కన్పిస్తాయి- హుద్దానులో మనకార్ అనే కొలతకు 12 పళ్లు, 8 పళ్ళు, 3½ పళ్ళు, 9 పళ్ళు యీ విధంగా రకరకాల విలువ వున్నది- భూమికొలత విషయములో దక్షిణాదిన కాని, కేవలం అనే కొలతలు, ఉత్తర దేశములో కాట్టా, బిగా అనే కొలతలు వున్నాయి- ఎకరం అనేది ఇటీవల వాడుకలోకి వచ్చింది. బీహారు, బెంగాలులలో బిగా అనేకొలతకు అనేక రకాలు విలువున్నాయి- భారతదేశములోని తూనికరాళ్ళు, కొలత పాత్రలలో 150 రకాలున్నట్లు అంచనా చేయబడింది-

అంటే, భారత దేశానికంతకూ వర్తించే ఒక కొలత పద్ధతి, తూనిక పద్ధతి లేదన్నమాట- ఒక్క బొంబాయి రాష్ట్రంలోమాత్రం 1939లో కొలతలు, తూనికల ప్రమాణాలు శాసనబద్ధం చేయబడ్డాయి- ఇందువల్ల క్రయవిక్రయాలు జరిగినప్పుడల్లా, ఇటు అమ్మకందారు, అటు కొనుగోలుదారు, పుట్టి, మణులు మొదలైన వాటిని తమకు తెలిసిన పద్ధతిలోకి మార్చుకొని పేరం చేసుకోవలసివస్తున్నది- అమాయక రైతు తనధాన్యాన్ని మార్కెట్టుకు తీసుకువెళితే, యీ తికమకలు అర్థంకాక అయోమయావస్థలో పడుతున్నారు.

తికమకలవల్ల రైతుకేనష్టం

దళారులు, వ్యాపారస్థులు దొంగ తూనిక రాళ్ళను, తప్పుడు కొలతలను వుపయోగించడంవల్ల రైతులవిషయంగా నష్టపడుతున్నారు- కొలతలు, తూనికలలో యిట్టి భిన్నత్వం వుండడంవల్ల, రైతులు విచక్షణాజ్ఞానం లేకపోవడంవల్ల దళారీలు లాభపడి రైతు నష్టపడుతున్నాడు.

కొలతలు, తూనికలకు ప్రమాణాలు నిర్ణయించబడనందున గ్రామప్రాంతాలవారు మాత్రమే నష్టపడడంలేదు. నగర వాసులుకూడ మంగారాన్ని, రవ్వలు, కారపు పొడి లాంటి వాటిని కొనేటప్పుడు తూకాలలో మనదయం లేక గడబిడకలుగుతూ వుంటాయి- తూకంలో మోసం లేకపోవచ్చు- అయినా వాటి తూనిక విషయంలో ఎక్కువ జరిదయం లేక వారికి భయానందేళలు కలుగుతూ వుంటాయి.

ఈ భయానందేళలను, యీ గడబిడను తొలగించడానికి దశాంశపద్ధతి అమలు జరుపబడుతున్నది- అది అతి సులభమైనదేగాక సత్వేవర్యశాస్త్రి అమలులోవున్నది- శేర్లు మణులకు లెక్కగాని, పొడ్లుటన్నుల లెక్కగాని ఏదో ఒకటి దేశమంతటా అమలులో వున్నట్లయితే యీమార్పు అవసరమై వుండేదేగాదు- అట్టిపద్ధతి ఏదీలేనందున, సక్రమమైన పద్ధతి అవసరమైంది- పార్లమెంటు దశాంశ పద్ధతిని నిర్ణయించింది.

దశాంశ పద్ధతి

దశాంశ పద్ధతి అంటే ఏమిటి? దేనిని ఆంగ్లంలో మెట్రిక్ సిస్టమ్ అంటారు. మీటర్ అనే దానినుంచి ఆపేరువచ్చింది. యీ పద్ధతి క్రింద తూనికకు కిలోగ్రాము, పొడ కలిపేదానికి లీటర్ యీమాట్లుగా నిర్ణయించబడినాయి. ఈపద్ధతిలోని అంశాలన్నీ పదియోక్క భాగాల, గుణకాలు. పదులు వందలు వేలులాగా దశాంశపద్ధతిలో గ్రాము డెకాగ్రాము, హెక్టోగ్రాము, కిలోగ్రాము అంటాయి.

ఈపద్ధతియొక్క ప్రధాన ప్రయోజనం విమిటంటే దాని సౌలభ్యం.

1 మీటరు 10 డెసిమీటర్లు, 1 డెసిమీటరు 10 సెంటీమీటర్లు, 10 సెంటీమీటరు 10 మిల్లిమీటర్లు, 1 కిలోగ్రాము 10 హెక్టోగ్రాములు, 1 హెక్టోగ్రాము 10 డెకాగ్రాము, 1 డెకాగ్రాము, 10 గ్రాములు.

1 లిటర్ 1½ డెసిలిటర్లు, 1 డెసిలిటరు 10 సెంటిలిటర్లు, 1 సెంటిలిటరు 10 మిల్లిలిటర్.

ఒకమీటర్ దాదాపుగా ఒకగజానికి, ఒకకిలోగ్రాము ఒకశేరుకు, ఒక లిటర్ ఒకశేరు-కొలతకు సమానమని జ్ఞాపకముంచుకొంటే చాలు.

ఈదశాంశపద్ధతిని ప్రస్తుతంభారత దేశంలోనుండిలోనున్న బ్రిటిషు, లేక భారతీయ పద్ధతితో పోల్చి చూడండి.

5 తులాలు 1 పటాము, 16 పటాములు ఒక శేరు, 40 శేర్లు 1 మణుగు.

8 తులాలు 1 ఫలము, 8 ఫలములు, 1 శేరు, 5 శేర్లు 1 వీశ, 8 వీశలు 1 మణుగు.

16 ఔన్సులు ఒకపౌను, 28 పౌనులు ఒక క్వార్టరు, 4 క్వార్టర్లు ఒక హండ్రెడ్ వెయిటు, 20 హండ్రెడ్ వెయిట్లు ఒక టన్ను.

పైన పేర్కొన్న మూడాలలోని ఒకసంఖ్యకు, మరొకసంఖ్యకు ఎక్కడా సంబంధములేదు. మొదటిదానిలో 5,16,40, రెండవదానిలో 3,8,8 8, మూడవ దానిలో 16,28, 4,20 అవిధంగా జ్ఞాపకముంచుకోవాలి.

నాణెముల విషయంలోగాని, ద్రవపదార్థాల కొలతలలోగాని, పొడుగును కొలవడంలోగాని, తూనికలలోగాని, మూడాలు పది యొక్కగుణకాలు. లేక భాగాన్యలుగా వుంటాయి. ఒక మీటరుకు 10 డెసిమీటర్లు, 100 సెంటిమీటర్లు 1,000 మిల్లిమీటర్లు.

అతి సులభ పద్ధతి

ఈపద్ధతిలో 10 పాక్షికమిక సంఖ్యకు మన రెండు చేతులకు కలిపి పదివేళ్ళున్నాయి. పది, దాని భాగాన్యలైన 5, 2 సంఖ్యలలో వ్యవహరించడానికి ప్రత్యేక శ్రమపడ్డాం అవసరం లేదు. దశాంశ పద్ధతి అతి తేలిక పద్ధతి కాబట్టేమిగతా అన్ని పద్ధతులకంటే ఉత్తమమైనది. మొత్తం 58 దేశాలు ఈపద్ధతిని అమలులో పెట్టాయి. ఆసియా దేశాలలో చైనా, జపాను, ఇండోనేషియా, పర్షియాలు గత 30 సంవత్సరాలలోనూ యీ పద్ధతిని ప్రవేశపెట్టాయి.

దశాంశ పద్ధతిని ప్రవేశపెట్టడంవల్ల భారతదేశానికి అనేక ప్రయోజనాలు చేకూరగలవు. కొలతలు, తూనికల విషయంలో ప్రస్తుతమున్న గడబిడ తొలగిపోయి, వ్యాపారలావాదేవీలలో మోసం తొలగిపోతుంది. దేశమంతటా ఒకేరకమైన పద్ధతి వుండడంలో జాతీయ సమైక్యత పెంపొందుతుంది. వాణిజ్యం అభివృద్ధిచెందుతుంది. విదేశాలనుంచి యంత్రాలను కొనుక్కోడానికి అంతర్జాతీయ వాణిజ్య రంగంలో పోటీ రాకుండా నిర్వహించగలవు.

యూనివర్సిటీ గ్రాంట్సు కమీషన్ అధ్యక్షుడు శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ నటి సాయంత్రం 5 గంటలకు ఉస్మానియా విశ్వవిద్యాలయ అధ్యాపకుల సంఘం యాజమాన్యంలో విశ్వవిద్యాలయ మహిళా కళాశాలలో ప్రసంగిస్తారు.

లోకసహాయక సేన

నల్లగొండలో పాసింగ్ ఔట్ పరేడ్ ఉత్సవం

హైదరాబాద్, అక్టోబర్ 22

లోకసహాయక సేన ఉత్సవం, పాసింగ్ అవుట్ పరేడు నల్లగొండలో 1956 అక్టోబరు 13 వ తేదీన సాయంత్రం 4-30 గంటలకు పి.డబ్ల్యు.డి. కార్మిక శాఖల ఉపమంత్రి శ్రీ ఎం. ఎస్. రాజలింగంగారి అధ్యక్షతనజరగాయి- శిబిర ప్రాంగణం సుందరంగా అలంకరించబడింది- అధికారులు పరిసర గ్రామాలనుంచీ, పట్టణంనుంచి వచ్చిన వ్యవసాయదారులు అధిక సంఖ్యలో ఈ ఉత్సవాలకు హాజరైనారు-

లోకసహాయక సేన పథకంక్రింద ప్రారంభంలో శిక్షణకొరకు 600మంది అభ్యర్థులు రిక్రూట్ చేయబడ్డారు- వారిలో 477 మంది శిక్షణ విజయవంతంగా ముగించుకున్నారు- వారికి వ్యాయామము, డ్రిల్లు, రైఫిల్ ఉపయోగం, ఫీల్డు ఇంజనీరింగు, విద్య, ప్రథమచికిత్స, పారిశుద్ధ్యం మొదలగు విషయాలలో శిక్షణ ఇవ్వబడ్డది. శిక్షణ శిబిరం 1956 సెప్టెంబరు 15 వ తేదీ మొదలు అక్టోబరు 14 వ తేదీ వరకు సెలవులపాటు నిర్వహింపబడ్డది-

నల్లగొండ జిల్లా కలెక్టరు శ్రీ సి-ఎస్-శాస్త్రి, ఐ-పి-ఎస్- ప్రసంగిస్తూ లోకసహాయక సేన పథకం ప్రాధాన్యమును ప్రస్తావించి యీశిక్షణపొందినవారంతా శిబిర జీవితంలో కలిగివుండిన ఉత్సాహాన్ని, అభినివేశాన్ని, క్రమశిక్షణను ఆ తరువాత కూడా కనబరచాలని విజ్ఞప్తి చేశారు- ఉపసూత్రిగారు వందనసమర్పణ కార్యంచేసి 'మార్చ్‌పాస్టు'ను తనఖీ చేశారు- వారు తమఉపన్యాసంలో దేశభక్తి, క్రమశిక్షణల ప్రాముఖ్యాన్ని వివరించారు- ఉత్తమఅభ్యర్థులకు, ప్లాటూన్ నాయకులకు మెరిట్ సర్టిఫికేట్లను, ట్రైనింగ్ సర్టిఫికేట్లను బహుకరించారు. ప్రథమ ద్వితీయులుగా ఎన్నిక చేయబడిన ఉత్తమ అభ్యర్థులకు ప్రత్యేక బహుమతులుగా పెండి కప్పులను బహూకరించారు. ఇంతేగాకుండా వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన వారికికూడా ఉపమంత్రిగారు బహుమతులు పంచిపెట్టారు- వీటిని కలెక్టరుగారు విరాళంగా ఇచ్చారు.

డిప్యూటీ కలెక్టరు, అనుసంధానాధికారియైన శ్రీ బి-కె-వెంకయ్య అధికారులకు, అనధికారులకు, జిల్లా బోర్డుసభ్యులకుకృతజ్ఞతలు తెలిపారు- జాతీయ గీతాలాపన అనంతరం రాత్రి 7 గంటలకు ఉత్సవం ముగిసింది- తరువాత ప్రధాన అతిథి గౌరవార్థం విందు విస్తారంగా చేయబడింది-

జోర్డాన్ ఎన్నికలు

బాగ్దాద్ ప్యాక్టునువ్యతిరేకించే ప్రంటుకు ఘన విజయం

అమన్, అక్టోబర్ 22

జోర్డాన్ ఎన్నికల శాసనాలు తొలి ఫలితాలు బాగ్దాద్ ప్యాక్టును వ్యతిరేకించే జోర్డాన్ ప్రంటుకు ఘన విజయం కలిగేటట్లు సూచిస్తున్నవని ముఖ్యప్రాప్య వార్తానస్థ పేర్కొన్నది 36 సభ్య డిప్యూటీల ఎన్నిక ప్రకటించబడింది. ముగింపు స్థానాల ఫలితాలు వకటించబడవలసివున్నది. జోర్డాన్‌లో జనరల్ ఎన్నికలు జరగడం యిది నాల్గవసారి.

ఐక్యరాజ్యసమితి

1957 సాంకేతిక కార్యక్రమానికి 155 లక్షల డాలర్లు

న్యూయార్క్, అక్టో 22

ఐక్యరాజ్యసమితి 1957లో విస్తృతంగా అమలుజరిపే సాంకేతిక సహాయ కార్యక్రమానికి 155 లక్షల డాలర్లు యిస్తానని నేడు అమెరికా వాగ్దానం చేసింది.

ఇది ఇలాఉండగా ప్రధానకార్యదర్శి డాగ్ హామర్‌షెల్డు నేతృత్వంలో ఐక్యరాజ్యసమితి సాంకేతిక సహాయ కార్యక్రమానికి ప్రారంభోత్సవము జరిపారు-

అమెరికా ప్రతినిధి క్రిస్టోఫర్ హెచ్- ఫీల్డ్స్ యిలా ప్రకటించారు. సహాయ కార్యక్రమానికి ఇతర ప్రభుత్వాలు మొత్తం 110 లక్షల డాలర్లు ఇస్తాయని వాగ్దానంచేశాయి అవన్నీ కలిపి మొదట ఎంత డబ్బు ఇస్తాయో తను అంత ధనం ఇచ్చేందుకై అమెరికా ఈ వాగ్దానం ఇచ్చినది. 1955లో ఈ ప్రభుత్వాలు ఇస్తున్న ధనం సుమారు ఇంతేవుంది.

1956 కార్యక్రమంలో 73 ప్రభుత్వాలు 299 లక్షల డాలర్లు విరాళ మిచ్చాయని, సుమారు 75 దేశాలు, సంస్థలు సహాయం పొందాయని హామర్‌షెల్డు ప్రకటించారు.

"మా ప్రభుత్వం 1956 కార్యక్రమానికి 4,50,00 డాలర్లకు తక్కువ కాకుండా విరాళమిచ్చింది 1957 కు ఈవిరాళాన్ని 5,00,000 డాలర్లకు పెంచుతున్నది" అని ఇండియా ప్రతినిధి పి. ఎల్- కాల్ అన్నారు-

శ్రీ సంజీవరెడ్డికి అభినందనలు

పండిట్ నరేంద్రజీ టెలిగ్రాం

హైదరాబాద్, అక్టో 22

అఖిలభారత కాంగ్రెస్ పక్ష అధ్యక్షుడు పండిట్ నరేంద్రజీ ఎం- ఎల్- ఏ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుశాసనసభా పార్టీ నాయకుడుగా ఎన్నికైన శ్రీ సంజీవరెడ్డిగారిని అభినందిస్తూ పత్రికా టెలిగ్రాం యిచ్చారు.

అందులో శ్రీ సంజీవరెడ్డి దేశానికి చేసిన సేవను ప్రస్తుతిస్తూ ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో సుస్థిరత్వం, రాష్ట్రీయతత్వం, బంధుప్రీతి అంతరించగలవని, రాష్ట్రంసర్వతోముఖంగా పురోగమించ గలదని ఆశాభావం తెలిబడ్డబడింది.

ఢిల్లీ ఆర్. ఎం. ఎస్ సమ్మె విరమణ

న్యూఢిల్లీ, అక్టో 22

ఢిల్లీ ఆర్-ఎం-ఎస్- ఉద్యోగులు నేడు సమ్మెమానివేసి పనిలో చేరారని తంతిశాఖాధిపతి డైరెక్టర్ జనరల్ విడుదలచేసిన ప్రకటనవల్ల తెలియవచ్చింది.

ఈసమ్మెమూలంగా ఢిల్లీలో తపాలావస్తువుల బుకింగ్‌పట్ల విధించిన నిబంధనలు ఉపసంహరింపబడ్డాయి-

సమ్మెకాలంలో ఢిల్లీలో గుట్టలు పడిన తపాలా అంతా రేపటికి పంపివేయబడగలదట-

గురువారం రాత్రినుండి ఈసమ్మె నిన్నటివరకు సాగుతున్న విషయం పాఠకులకు తెలిసినదే.

మొదటిఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 319 పరుగులు

ఇండియా జట్టు ఆట నేడే ప్రారంభం

మద్రాసు, అక్టోబర్, 22

ఇక్కడ ఆస్ట్రేలియా ఇండియా జట్టుల మధ్య జరుగుతున్న 3వ టెస్టు పోటీలలో నేడు ప్రథమ ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా జట్టు 319 పరుగులు చేసి అందరు ఔటు అయ్యారు.

ఇంతకుపూర్వం ఇండియా మొదటి ఇన్నింగ్స్‌లో 161 పరుగులు చేసినట్టు పాఠకులకు విదితమే.

నేడు ఆట ఆరంభమయ్యే ముందు ఇండియాజట్టు ఆటగాళ్ళు శ్రీయుతులు మంకడ్, రాయప్రభృతులు గేము ప్రారంభించి 29 పరుగులు చేసి ఔటు అయ్యారు.

లేఖిని

వరంగల్ కలెక్టరేట్ అవకతవకలు

అయ్యా!

ది 16-10-56 నాడు పైలు నెం. 74/5527లో చేయబడిన కలెక్టరు తీర్పు 28-9-56 నాటిది యిప్పించుకు అర్జీయివ్వగా సంబంధములేని వేరే విషయమును తెల్పుతూ పైకాయితు యివ్వబడినది. యింతగృద్ధిగా కార్యశక్తిగల అధికారులు వ్యవహరించినచో మాకు దిక్కెవ్వరు. అసలు సంగతి ఏమనగా మేము 1957 ఫసలీలో వేరుశనగ పిండి తకావిపై తీసుకొని పొలములలో వాడినాము- తదుపరి కమ్యూనిస్టుల పత్తిడివల్ల ఇండ్లు, పంటలను విడిచి తలదాచుకొనుటకు వేరే ప్రాంతములకు పోయినాము. కమ్యూనిస్టులు దాడులజరిపి ఇద్దరి వ్యక్తుల హత్యచేసి మా ఇండ్లు దోచి కాల్చి పశువులను తోలుకొని పంటలను లూటీచేసినారు- యీక్షణ తదుపరి మేము పై విషయములను తెలుపుచు తకావి మాఫీ యిప్పించుటకు కోరినాము. అప్పటివున్న తహశీలుదారుగారు మా స్థితులను విచారించి పైలులో మాఫీకొరకు వ్రాసినారు- నాటినుండి నేటివరకు దాదాపు అన్ని కచేరీలలో పదుల లెక్కలలో అర్జీలు యిచ్చితిమి. ఏకదానికి సమాధానమేదీ ఏ కార్రవాయి చేయబడలేదు. తుది తీర్పు 28-9-56 నాడు కలెక్టరుగారు చేసినదాని నకలు తీసుకొని మురాఫా చేయుటకు ఉద్యుక్తులమై వినతి చేయగా పైవిధముగా వ్యవహరించినది. దీనివలనమాకునకలు దొరుకక ము రా ఫా చేయ వీలులేకుండ అయినది అక్కడ దోచుకోగా మిగిలిన పశుసంపదను ఇప్పుడు అప్పు చేస్తు బక్కగొర్లవాకు దారితీయుచున్నారు. కావునమీవద్ద కాము ఖ ము న ప్రజాసామాన్యమునకు క్రింద అధికారులు చేయుచున్న అవకతవకలను తెల్యచేసి తగు నడుపాయమును కల్పించగోరుదుము.

ఇట్లు

రాజవరం గ్రామప్రజలు

నెల్లుట్ల వరదరావు

దూరప్రాచ్య, ఆఫ్రికా దేశాల వ్యవసాయదారుల సమావేశం

హైదరాబాద్, అక్టో 22

దూరప్రాచ్యం, ఆఫ్రికా దేశాలలోని ప్రధాన వ్యవసాయ దారులు వాటర్ రిసోర్స్ అధికారుల సమావేశం నవంబర్ 5 నుండి 16 వరకూ హైదరాబాద్‌లో జరుగుతుంది- 17 దేశాల నుండి 34మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశం వ్యవసాయం, ఇరిగేషన్‌లకు సంబంధించిన సామాన్య సమస్యలను చర్చిస్తుంది. భారత ప్రభుత్వ ఉద్యోగులే గాక వాషింగ్టన్ నుండి కొందరు నిపుణులువచ్చి ఈ సమావేశంలో పాల్గొంటారు- భారత ప్రభుత్వ ఆహార, వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ అతుల్ ప్రసాద్ సైన్ సమావేశాన్ని ప్రారంభిస్తారు.

ప్రకటన

డిప్యూటీ డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, డివిజన్ మహబూబునగర్ ఇందుమూలమున సర్వజనులకు తెలియజేయునదేమనగా కర్రకోళ్ళు, పెద్దరు బొంగులు, తంగడిపెక్కు, బ్యాటెక్కు, మరియు ఇతర పైదానాలు యొక్క పేటారా హరాజ్ జాబితా నెం 1157 తనవీ నరియగు తేది 12, 13 నవంబరు 1956 సోమవారము, మంగళవారము జరగు 1 ఘంటకు డివిజనల్ ఆఫీసర్‌గారి సమక్షమున, ఈ దప్తర్‌లోనే కాగలవు. కావున ఇష్టపడువారు మొట్టమొదట తమ పేర్లను రిజిస్ట్రేషన్, ఫీజు మరియు అప్పులను తీర్చుకలిగియుండు యోగ్యతా పత్రములను ముందుగా తీసుకొని జాబితాలో పేరు చేర్పించుకొనవలయును- అట్లు జాబితాలో పేరు చేర్చుకొనువారి బోలీ వేలములో అంగీకరింపబడదు.

వివరములు దప్తరులో విచారించి తెలుసుకొనవచ్చును.

ఇట్లు

బి. యస్. రెడ్డి, డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, మహబూబునగరం.

త్వరలో వచ్చుచున్నది.

మేఘనాథ్ భార్య సులోచన యొక్క మహా తర పౌరాణిక చిత్రము

ముక్తి ఫిలిమ్స్ వారి

"సతీ-నాగకన్య"

తారలు: నిరుపరాయ్, మనోహర్ దేశాయ్, ఎస్. ఎన్. త్రిపాఠి, మహీపాల్.

దర్శకత్వము: నమూభాయ్ మిస్త్రి.

దిల్‌షాద్ హైద్రాబాద్. ??? సికింద్రాబాద్.

(Trupix) క్యామ్‌సుందర్ పిక్చర్స్ విడుదల.

2 రోజులు మాత్రమే.

ప్రతిభా వారి "రేచుక్క" (తెలుగు)

తారాగణం: అంజలి, ఎన్. టి. రామారావు.

రాజేశ్వర్ టాకీస్ సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు:- 6-0, 9-30 Noll

(Trupix) భ్రమియా రిలీజ్.

16 వ సంయుక్త వారము.

గురుదత్ వారి "ఏ- బి- సి"

తా॥ దేవానంద్, షకీల్, కె. ఎన్. సింగ్, జానివాకర్.

ప్యాలెస్ హైద్రాబాద్.

(Trupix) విజయ రిలీజ్.

అక్టోబరు 25 వ తేదీ బ్రహ్మాండమైన విడుదల.

ఉత్తమ చిత్రములలో యిది ఒక ప్రమాణమైనది.

జోయాపిక్చర్స్

బాల సన్యాసమ్మ కథ

(తెలుగు)

తా॥ జి. వరలక్ష్మి, కృష్ణకుమారి, బాలసరస్వతి, సూర్యకాంతం, జగ్గయ్య, చలం, రేలంగి, గుమ్మడి.

డైరెక్షన్:- పి. సుబ్బారావు.

సంగీతము:- రాజేశ్వరావు.

రాజేశ్వర్ రాహత్ కమల్

సికింద్రాబాద్. హైద్రాబాద్. హైద్రాబాద్.

మార్కండేయ వరంగల్.

(పూర్ణ రిలీజ్)

Edited, Printed & Published by N. Narotham Reddy M.A. at the Golkonda Publications Ltd, Hyderabad